కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెని.
ప్రైవేట్ లిమిటెడ్,
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 149

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

బుధవారం 31-8-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేజిక్కి సతర్వాతే మంత్రివర్గం మార్పు

ఐక్యసంఘటన ఆలోచన: అసెంబ్లీ సమావేశంనాటికి చరమస్థాయి

అప్పటి ముఖ్యమంత్రిని మార్చాలా వద్దా అనే విషయమై విభిన్నాభిప్రాయాలు

ఎన్నికలపోటీ అనంతరస్థితి: ఉభయవర్గాల సమీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 30: ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో విజయం సాధించిన ఐక్యసంఘటన పక్షంవారు, ముందు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేజిక్కించుకుని, ఆ తర్వాత మంత్రివర్గ పునర్నిర్మాణం కోసం ప్రయత్నిస్తారని తెలుస్తోంది.

మంత్రివర్గ పునర్నిర్మాణం వ్యవహారం, నవంబర్‌లో శాసనసభ సమావేశంనాటికి చరమస్థాయికి రాగలదని అనుకుంటున్నారు. అయితే ఈ విషయంలో ఐక్యసంఘటన వారిలో రెండురకాల అభిప్రాయాలు ఉన్నవట. ఒకరు మంత్రివర్గాన్ని పూర్తిగా మార్చివేయాలని, మరొకరు ఇప్పటి ముఖ్యమంత్రిని ఇట్లాగే ఉంచి, మంత్రులను మార్చితే చాలని అంటున్నట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘానికి మంత్రివర్గ అనుకూలపక్షము వారి, వ్యతిరేక వరమువారి బలాబలాలు బయల్పడుటమ్రుతో ఉభయ వర్గాలు వారి వారి శిబిరాల్లో ఎన్నిక ఫలితాలను గూర్చి భవిష్యత్ కార్యక్రమాలను గూర్చి పునర్విమర్శ చేస్తున్నారు.

ఈ ఎన్నిక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో మంత్రివర్గపక్షము ఇదివరకువున్న బలాన్ని కోల్పోయిందని చెలువడమేగాక వ్యతిరేకపక్షము ప్రదేశ్ కాంగ్రెసులో బలము ఎక్కువచేసుకున్నదని రుజువు కలిగింది. ఈఎన్నిక ప్రచార కార్యక్రమములోనే మంత్రివర్గ వ్యతిరేకుల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానానికి గూడా సంతకాలు సేకరిస్తూ వచ్చారు. నిబంధనల ననుసరించి విశ్వాస రాహిత్యతీర్మాన ప్రతి పొదవవలసి ఆ స్కూరము శేకపోయి శాఎక్కువ మంది సభ్యులు కాము అధ్యక్షులుగా ఉండరాదని కోరుతున్నప్పుడు తాము అధ్యక్షులుగా వుండదలచుకోలేదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పొదిశి అలీకి స్పష్టము చేసినట్లుల అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తోంది. ఈ సంగతిని గూర్చి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను విచారించగా ఈ విషయమై ఒక ప్రకటన చేసేటప్పుడు పత్రికా ప్రతినిధులకు తెలుపుతాము అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో అయిదుస్థానాలు గెల్చుకున్న ఐక్యసంఘటన వారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు రాజీనామా ఇచ్చినప్పుడు ఒక రెండు రోజులలో ఆస్థానాన్ని కూడా భర్తీ చేసుకొని ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘంలో మెజారిటీస్థానాలు సంపాదించడానికి యత్నిస్తున్నారు. శ్రీ నరోత్తమరెడ్డి రాజీనామా ఇస్తారనే వార్తలు వ్యాపించే సమయంలోనే అప్పుడే ఈ పదవికి ఐక్య సంఘటనలో ఎవరు సంసిద్ధమవుతున్నారు. అనే ప్రశ్న బయలుదేరింది. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికకు రావచ్చునని కొందరు అభిప్రాయపడుతున్నారు. కొందరు ముఖ్యమంత్రి పదవి ఆంధ్రప్రాంతము వకువుంటే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి తెలంగాణా వారికి వుండాలని అందువల్ల పదవి తమకు రావాలని కోరుతున్నారు. అయితే ముఖ్యమంత్రి పదవి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవి ఒక ప్రాంతమువారికి వుండరాదని ఏక్కడా లేదు. అయితే రెండూ వారో ప్రాంతము వారికి ఇస్తే మంచి నాం ప్రదాయము అవుతుందని అంటున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసుఎన్నికలసంఘము, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవి చేజిక్కించుకున్నాక మంత్రివర్గ పునర్నిర్మాణము జరగాలని కోరుతోంది. వ్యతిరేకవర్గమువారి కొన్ని నామములు ఇవ్వాలని కోరడమే గాక వున్నవారిని కొందరిని తీసివేయాలని పట్టుబడుతారని సూడా అంటున్నారు.

అయితే మంత్రివర్గంలో వున్నవారిని తీసివేయడముగాని, కొత్తవారిని తీసుకోవడముగాని ముఖ్యమంత్రికి గల అధికారాన్ని అవిచ్ఛిన్న అధికారమే నని అధికాంశ వర్గము వారు వాదిస్తున్నారు.

నవంబరులో శాసనసభల సమావేశము జరిగినప్పుడు ఈ వుద్యమము గూడా చరమస్థాయికి తెచ్చుటకు ఐక్యసంఘటన వారు పథకాలు వేస్తున్నారు.

అయితే వ్యతిరేకులలో రెండు అభిప్రాయాలు గోచరిస్తున్నాయని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తోంది. నాయకత్వము, మంత్రివర్గము గూడా మారాలన్నది ఒకవర్గము, నాయకత్వము అల్లాగే వుంచి కొందరు మంత్రులను తీసివేసి, కాంగ్రెసు అధిష్టాన వర్గసలహాతో కొత్త మంత్రులను వేసుకోవాలనేది రెండో వర్గ అభిప్రాయము. మొదటివర్గము నాయకత్వము మారాలనే ముందు ముఖ్యమంత్రి ఒక వర్గముతో ఎక్కువగా సన్నిహితముగా వుంటున్నారనే ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి వరాలకు అతీతుడుగా వుంటాడంటూ శ్రీకాకుళము, విశాఖ జిల్లాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్ళారని చెపుతున్నారు. వీరు తమ విషయంలో తొందరలో ఏమీ చేయరని సమంబరుకు ఈ విషయంలో వీరి పూర్వపక్షము వెల్లడి అవుతుందని చెపుతున్నారు.

ఐక్యసంఘటనకు చెందిన మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, మంత్రి కొండాలక్ష్మణ్, డాక్టరు చెన్నారెడ్డి, వల్లూరి బసవరాజు, జె. వి. నరసింగరావు ప్రభృతులు తమ, తమ అనుచరులతో సమాలోచనలు నిన్న, ఇవాళ చేస్తున్నారు.

నిన్న శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఇంట్లో మంత్రివర్గ పక్షము వారి సభలో అల్లూరి సూట్లాడుతూ ఈ ఎన్నికలలో మంత్రివర్గ పక్షానికి ఓటమి వచ్చినమాట వాస్తవమేనని అయితే రాజకీయ జీవితములో జయాపజయములను సమానముగా స్వీకరించినప్పుడే ముందు అడుగువేయగలమని చెప్పారుట.

నిన్న సాయంత్రం మళ్లీ ఈ కార్యకర్తలు బంజారా కొండలపై మంత్రి శ్రీ రంగారెడ్డి బసలో సమావేశమై పరిస్థితిని, కాంగ్రెసు సంస్థను పటిష్టము చేసే సంగతిని ఆలోచించారు.

ఇవాళ కూడా మూడుమండల ముంది కార్యకర్తలు శ్రీ పీడతల రంగారెడ్డి బసలో సమావేశమై ఎన్నికల అనంతరము ఏర్పడిన పరిస్థితిని పర్యాలోచన చేశారు.



ప్రతి దుకాణంముందూ ధరల జాబితా వుండడం అవసరమన్నారు ప్రధాని నెహ్రూ

బట్టల ధరలు తగినంతగా తగ్గకపోతే చట్టరీత్యా చర్యలు

లోక్‌సభలో మంత్రి ప్రకటన: దసరా దీపావళినాటికి తగ్గవచ్చని ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 30: జవుళి పరిశ్రమలో వస్త్రాల ధరల తగ్గింపు సంతృప్తికరముగా లేకపోతే ధరలను తగ్గించేందుకు ఇతర చర్యలు, చట్టరీత్యా చర్యలు తీసుకోవలసి వస్తుందని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ యన్. కనుంగో ఇవాళ లోక్‌సభలో ప్రకటించారు.

వస్త్రాలధరలనుఎంతతగ్గించాలనిసూచించారో, దానిమీద ప్రభుత్వ అభిప్రాయం ఏమిటి అని శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానము ఇస్తూ యీ విషయంలో ప్రభుత్వము భారతి జవుళి మిల్లుల సమూహ్యకు సూచనలు ఏమీ ఇవ్వలేదని శ్రీ కనుంగో అన్నారు. తి మకు తృప్తికరముగా వాళ్లే ఒక నిర్ణయానికి రావాలని తమ ఉద్దేశ్యమనీ యీ విషయంలో వేరం ఏమీ యదలబలేదని చెప్పారు.

పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వమే వస్త్రాలకు ధరలు నిర్ణయించవచ్చును గనుక ఉత్పత్తి మొదలు వంపిణీ వరకు ఖాయిదా చేయాలనే ఆలోచన లేదని చెప్పారు.

పదిహేను నిమిషాలపాటు జవుళి పారిశ్రామికులు ధరలను తగ్గించనందుకు ఆందోళన వ్యక్తంచేస్తూ సభ్యుల అనుబంధ ప్రశ్నల వర్షం పరిశీలించారు.

దసరా, దీపావళి పండుగలనాటికి ధరలు తగ్గవచ్చునని శ్రీ కనుంగో సమాధానము ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ విశ్వాసం పొందాలని సంజీవయ్య యత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30; నవంబరులో శాసనసభల సమావేశము జరిగేలోగా శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుడు (ముఖ్యమంత్రి) కాంగ్రెసు సభ్యుల విశ్వాసమును పొందటానికి ప్రయత్నించగలరని తెలుస్తోంది.

కాంగ్రెసు కార్యకర్తలు, శాసన సభ్యులు సమావేశమై ఇదే సూచన చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెసు పక్షమున బలపర్చుటానికి చర్యలు తీసుకోవలసిందిగా అనేకమంది కార్యకర్తలు కోరారు. మరికొంతమంది ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితో విశ్వాసము ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులనుండి సంతకాలు సేకరించాలనికూడా సూచించారు.

జోర్డాన్ ప్రధానమంత్రి, మరో 10 మంది అధికారుల హత్య

విదేశాంగ కార్యాలయంలో బాంబు ప్రేలుడు ఫలితం: రాజధాని అంతటా ముట్టడి స్థితి

కొత్త ప్రధానిగా బజాత్ తలహౌంట్

అమ్మాన్, ఆగస్టు 30: జోర్డాన్ ప్రధానమంత్రి హజా మజారీ, మరో 10 మంది అధికారులు విదేశాంగ శాఖ కార్యాలయంలో నిన్న బాంబు ప్రేలుడువల్ల ప్రాణాలు కోల్పోయారు; మరో 34 గురు గాయపడ్డారు. వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

రాజధాని అంతటా ముట్టడి స్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించి కర్ఫ్యూ అమలు జరిపింది. ఈ దురంతాన్ని విచారించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

జోర్డాన్ రాజు మంత్రివర్గ అవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి, బజాత్ తల్‌హౌంట్‌ను నూతన ప్రధానిగా నియమించినట్లు తెలిసింది.

విదేశాంగశాఖ భవనంలో రెండు సార్లు బాంబులు ప్రేలాయని, మొదటి బాంబు విదేశాంగ శాఖ కార్యాలయంలో ప్రేలినతరువాత, 20 నిమిషాలకు అదే భవనంలోఉన్న సమాచార శాఖ కార్యాలయంలో ప్రేలిందని తెలిసింది

రాజు స్వయంగా రక్షణ కార్యకలాపాలు చూస్తున్నారు. రాజధానిలో కీలక ప్రాంతాలలో సేనలను కాపలా పెట్టారు.

హుస్సేన్ రాజు పక్షాన అమ్మాన్ రేడియో ప్రధానమంత్రి మరణవార్తను ప్రకటించింది.

బెరూట్‌కు చేరుతున్న వార్తల ప్రకారం విదేశాంగ శాఖ భవనానికి ప్రహ్మాండమైన నష్టం జరిగిందని తెలుస్తున్నది. శ్రీ హజాలీ శరీరంతోపాటు ఒక విదేశాంగశాఖ కార్యదర్శి దేహం కూడా భవన శిథిలాలలో కూరుకొనిపోయి ఉన్నాయని ఈ వార్తలు తెలుపుతున్నాయి. చనిపోయినవారిలో విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి కూడా ఉన్నారు.

ఈ ప్రమాదం జరిగిన సందర్భంలో ప్రధానమంత్రి విదేశాంగమంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. విదేశాంగ మంత్రి అయిన శ్రీ మూసా సాసీర్ లెబనాన్‌లో జరుగుతున్న అరబ్ లీగ్ సమావేశాలలో పాల్గొంటుండటంవల్ల ప్రధానమంత్రే విదేశాంగశాఖ చూస్తున్నారు.

విదేశాంగశాఖ భవనంలో క్రింది భాగంలో విదేశాంగ కార్యాలయం, పైభాగంలో ప్రధానమంత్రి కార్యాలయమూ ఉన్నాయి.

ఈ భవనపు బేస్‌మెంటులో అమర్చిన బలమైన బాంబును ప్రేల్చటంవల్ల ఈ ప్రమాదం సంభవించింది.

జోర్డాన్ ప్రభుత్వం నేడు విదేశాంగ కార్యాలయం ప్రేలిన సందర్భంగా అమ్మాన్‌లో ముట్టడి పరిస్థితిని ప్రకటించింది.

రాజధానిలో కర్ఫ్యూ ప్రకటింపబడింది. నగరంలోని రాకపోకలన్నీ నిషేధింపబడినాయి. నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఆక్రమించి మూసివేయటానికి సైనికులు బడి వడిగా కదిలారు. సైనికులు నగరంలోని కీలకస్థానాలను త్వరితగతిన ఆక్రమించారు. జోర్డాన్ రాజు భద్రతా చర్యలకు స్వయంగా ఆధ్వర్యం వహించారు.

నూతన ప్రధాని

శ్రీ బహ్‌జత్ తల్‌హౌనీని ప్రధానమంత్రిగా జోర్డాన్ రాజు నియమించారనీ, ఆయన తన మంత్రివర్గాన్ని నిర్మించారనీ రాజభవన ముఖ్యులలో ఒకరు తెలియచేశారు.

అమ్మాన్‌లో మొత్తం రెండు ప్రేలుడు

(4 పేజీ చూడుడు)

భూసంస్కరణల బిల్లుకు సవరణలు

కేరళ కమ్యూనిస్టుపార్టీ చర్య

త్రిచూర్, ఆగస్టు 29: కేరళ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రసంఘం, కేరళ శాసన సభలోని కమ్యూనిస్టు సభ్యుల సంయుక్త సమావేశం నేటి సాయంత్రం ఇక్కడ ప్రారంభమైంది. 101 మంది సభ్యులు పాల్గొన్న ఈ సమావేశానికి కేరళ ఆర్థిక శాఖ మాజీ మంత్రి శ్రీ సి. అచ్యుత మీనన్ అధ్యక్షత వహించారు. సమావేశం మూడు రోజులు జరుగుతుంది.

రష్యా చైనాల వివాదం

శ్రీ నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 29: సోవియట్ యూనియన్ శాంతి సిద్ధాంత విషయకమైన వివాదాన్ని గురించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూను ప్రశ్నించగా ఆ ఉభయ దేశాలమధ్య విభేదాలు ఉంటే ఉండవచ్చునని, కాని తనకా విషయం తెలియదనీ ఆయన అన్నారు.

భాయీ సాబ్

"మన పక్కింటి ఇంట్లో ఏని చేస్తున్నాడట ఈ ఇతగాడు; అదే జీతం ఇస్తే మన ఇంట్లో పని చేస్తానంటున్నాడు; ఐతే మార్కెట్‌కు రోజూ తననే పంపించాలని షరతు పెడుతున్నాడు; తీసుకుందామా?"

త్రృతీయ ప్రణాళికకు రష్యా సహాయం

ఇదివరకటి రు 180 కోట్లుగాక మరో రు 60 కోట్లు ఋణం: మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 30: భారత దేశానికి తృతీయ ప్రణాళిక అమలు నిమిత్తం 50 కోట్ల రూబుళ్ళు (సుమారు రు. 60 కోట్లు) అదనంగా అప్పు ఇవ్వడానికి సోవియట్ యూనియన్ తన సంసిద్ధతను వెల్లడించిందని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

తృతీయ ప్రణాళికకు రు. 180 కోట్లు ఇవ్వడానికి ఇదివరకే అంగీకరించి వున్నది. అదిగాక మరో 50 కోట్ల రూబుళ్ళు ఇవ్వడానికి ఇప్పుడు సిద్ధంగా వున్నది.

శ్రీ రంగుభాగ్ సింగ్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ భారత ప్రభుత్వం ఈ సహాయాన్ని స్వీకరించగలదని శ్రీ దేశాయ్ తెలియజేశారు. సోవియట్ ప్రభుత్వ ప్రతినిధులతోను, ప్రణాళికా సంఘంతోను ఈ సొమ్ము ఖర్చుచేసే పద్ధతి, దేనికి ఖర్చుచేయాలి అన్న విషయాలనుగురించి చర్చలు సాగించాక ఆలోచించగలమని వివరించారు.

సోవియట్ సహాయం గురించిన ఇదే ప్రకటనను రాజ్యసభలో ఈప ఆర్థిక మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ కూడా చేశారు. శ్రీ సింహాచలం సింగ్ ప్రశ్నకు జవాబిస్తూ ఈ కొత్త అప్పుమీద వడ్డీ మామూలుగానే 2½ శాతం వడ్డీ ఇవ్వాల్సివుంటుందని చెప్పారు. శ్రీ రామనాథన్ చెట్టియార్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ క్రొత్త అప్పులో మొత్తం రు 8కోట్లు అవుతుందన్నారు. శ్రీ వి. సి. పక్కా ప్రశ్నకు బదులు చెపుతూ సోవియట్ యూనియన్‌నుంచి సరుకుల కొనుగోలు రు మాత్రమే ఈ ఋణం వినియోగించుకోవాలన్న నిబంధన వున్నదని వెల్లడించారు.

రూబుల్‌కు ప్రపంచ మార్కెట్‌లో ఖచ్చితమైన కొనుగోలుశక్తి లేనందువల్ల దాని విలువను రూపాయిలలో ఎలా కట్టుతారని శ్రీ సి. డి. పాండే ప్రశ్నించారు.

శ్రీ దేశాయి సమాధానమిస్తూ అధికారుల ప్రకారం ఒకరూబుల్‌కు రు 1.20 న. పై. లని చెప్పారు. రష్యాలో విహార యాత్రకయితే రూపాయకు రెండు రూబుళ్లు సమానమన్నారు.

కార్పొరేషన్ ఆయుర్వేద చికిత్సాలయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29. హైదరాబాదు కార్పొరేషన్‌వారి ప్రస్తుత ఆయుర్వేద చికిత్సాలయము మన మేయరు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నిన్న రెయిస్ బజార్, ప్రకాశం భవనంలో ప్రారంభోత్సవం జరిపారు. ఈ వుత్సవంలో కమిషనరు, అదనపు కమిషనరు, వార్డు సభ్యుడు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభుత్వ అభివృద్ధి ఋణం 9 కోట్లు పూర్తిగా వసూలు

బొంబాయి, ఆగస్టు 30: 4 శాతము 1969 ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్రాల అభివృద్ధి ఋణాలు ఎక్కువగా సేకరించబడినందున ఋణ సేకరణ చాలించడమైందని రిజర్వుబ్యాంకు నేడు ప్రకటించింది.

4% 1969 గుజరాత్ రాష్ట్రాభివృద్ధి ఋణము పూర్తిగా లభ్యమైనందున ఆ ఋణసేకరణకూడా చాలించడమైంది.

రామేశ్వర యాత్ర! రైలు ప్రయాణము!!

24-9-60 తేదీన తిరుపతినుండి ప్రారంభింపబడును

జగదా పేదుకలను క్షేత్రోత్సవముగా చూచి తరించుటకు మైసూరు, బెంగుళూరు, మరియు రామేశ్వరం, కన్యాకుమారి, మధుర, శ్రీరంగం, వగైరా 43 క్షేత్రములు దర్శనీయములు.

రెండు పూటల ప్రాహ్మణ భోజనంతో సహా టికెట్టు 1 కి కూ. 165/-

వివరములకు:-శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

తిరుపతి — చిత్తూరుజిల్లా(A.P.)

జిల్లా పరిషత్తు - విశాఖపట్టణం

విశాఖపట్నం జిల్లాపరిషత్తు అధికారములోనున్న ప్రాంతములో పని దేయుటకు ఈ దిగువ వివరించిన ఉద్యోగములకు (15-9-1960) వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ అర్హతలు కలవారు పిలిచినప్పుడు తమ స్వంత ఖర్చులతో జిల్లాపరిషత్తు ఆఫీసులో డిస్ట్రిక్టు సెలక్షను కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు తయారుగా నుండవలెను. దరఖాస్తులు సాదాకాగితము మీద యీ క్రింది వివరములతో పంపవలెను.

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు. 2. తండ్రి పేరు. 3. ప్రస్తుతపు అడ్రసు. 4. నికరమైన అడ్రసు. 5. పుట్టిన తేదీ, ఊరు. 6. విద్యార్హతలు. 7. గడచిన అయిదువేండ్లలో ఒక వేడాదికంటె హెచ్చుగా నుండిన ప్రదేశము, అడ్రసు. 8. ఇంతవరకు ఉద్యోగము ఏదైనా చేసియుండిన ఆ వివరములు.

అభ్యర్థులు, తమ దరఖాస్తులను, క్రింది సంతకముదారునకు అడ్రసుచేస్తూ, కవరు పైభాగమున ".....గా ఎన్నుకొనబడుటకు దరఖాస్తు" అని వ్రాయవలెను. యోగ్యతా పత్రము కాపీలు మాత్రమే అటెస్టు చేయించి పంపవలెను.

అర్హతలు, వయోపరిమితి, మరతులు, నిబంధనలు, ప్రతి యుద్యోగమునకు ఎదురుగా వివరింపబడియున్నవి.

"విశాఖపట్నం జిల్లాపరిషత్తు ఫండు"నకు ప్రతి దరఖాస్తుదారు రు. 5.00 (అయిదు రూపాయలు) రుసుమును ప్రభుత్వపు ఖజానాలో చెల్లించి, పొందిన చలానా జతపర్చి పంపవలెను. ఈ రుసుము మనియార్డరుద్వారాగాని లేక ఇండియన్ పోస్టలు ఆర్డరు ద్వారాగాని కూడ చెల్లించవచ్చును.

"షెడ్యూలు కులములు షెడ్యూలుతెగలు, లేక వెనుకబడిన జాతులకు చెందిన వారమని, తెలుపుకొను అభ్యర్థులు తమ దరఖాస్తులకు యిందుకు సంబంధించిన సర్టిఫికేట్లు, తాలూకా తహసీల్దారు వారివద్దనుండి పొంది జతపర్చవలెను. ఇట్టి తరగతులకు చెందినవారి విషయములో వయోపరిమితి 5 సంవత్సరములవరకు సడలింపబడును. వీరు రుసుము చెల్లించనవసరములేదు.

పైని తెల్పిన విధముగా పంపని దరఖాస్తులు ఆలోచనకు తీసికొనబడవు.

ఇదివరలో ప్రభుత్వపుఖాతాలలోగాని, లేక స్థానికసంస్థలలోగాని పని చేయు దరఖాస్తుదార్లు వారు పనిచేయు, ఆఫీసు, అధికారి ద్వారా తమ దరఖాస్తులను పంపవలెను.

ఉద్యోగములకొరకు యిదివరకే జిల్లాపరిషత్తుకు దరఖాస్తులు పంపుకొనిన వారు, నిర్ణీతమైన రుసుము చెల్లించి, కొరిన భోగట్టాతో తిరిగి దరఖాస్తులు పంపుకోవలెను.

ఉద్యోగము పేరు	జీతం స్కేలు పోస్టుల సుమారు సంఖ్య	వయోపరిమితి	కనీస విద్యార్హతలు వగైరా
ఉపాధ్యాయులు ఎలిమెంటరీ	రు. 80-1-42-2-60	17 సంవత్సరములకు తక్కువకాక, 30 సం.కు యెక్కువకాక	హైయ్యర్ గ్రేడు ట్రైనింగు
ఉపాధ్యాయులు సెకండరీ, సీనియర్ బేసిక్.	రు. 45-2-55-3-100-4-120	డిటో	ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో ఉత్తీర్ణత, మరియు సెకండరీ గ్రేడు ట్రైనింగు-సీనియర్ బేసిక్ ట్రైనింగు.

(సం) వి. బాలకృష్ణమూర్తి,
కార్యదర్శి.

తుంగభద్ర బోర్డు: ఇరిగేషన్ బ్రాంచి

అమరావతి, హోస్పేట పోస్టు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్ నం: 1 అమరావతి, హోస్పేట పోస్టువారిచే యీ క్రింద తెలిపిన పనులకు 1960 సెప్టెంబరు 26 వ తేదీ మ॥ 8 గంటలవరకు సీలువేసిన "లంప్‌సం" టెండర్లు దాఖలు చేసికొనబడును.

వరుస నెం.	పని వివరము	టెండరు డాకుమెంటు అమ్ముకొలం	ఒక సెట్టు టెండరు డాకుమెంటు ఖరీదు	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్	అదన సెక్యూరిటీ డిపాజిట్
1	2	3	4	5	6
1.	హైలెవల్ కెనాల్ మైలు 4-6-416 వద్ద అండర్‌టన్నెలంక్టుట 24-9-60	19-9-60 టు	రు. 5-10	రు. 8500	రు. 8500

పని పూర్తిచేయుటకు నిర్ణయించిన కాలము:—పదిహేను నెలలు.

2. టెండర్లు ఆదేదినము (26-9-60) మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. అప్పుడు టెండర్లుగాని లేక వారి యేజెంట్లుగాని హాజరు కావచ్చును.

3. కాంట్రాక్టు డాకుమెంటు చూడగోరు టెండర్లకు సదరు డాకుమెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్, నం: 1, అమరావతి, హోస్పేట పోస్టు వారి ఆఫీసునందు పై స్టేటుమెంటులోని 3వ కాలములో తెలిపిన తేదీలలో ఆఫీసు వేళలలో లభించును.

4. టెండర్లు నిర్ణయించిన ఫారములో నుండవలెను. సదరు ఫారములు కావలసినవారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్, నం: 1 అమరావతి, హోస్పేట పి. ఓ. వారివద్ద పై స్టేటుమెంటులోని కాలము 4 లో తెలిపిన మొత్తము చెల్లించి పొందవలెను.

5. సదరు 4 వ కాలములో తెలిపిన సొమ్ము మనియార్డరుద్వారా పంపవచ్చును లేక రొఖముగా స్వయంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైలెవల్ కెనాల్ డివిజన్ నం 1 అమరావతి, హోస్పేట పోస్టు, బళ్ళారిజిల్లా, వారికి చెల్లించవచ్చును.

కె॥ ఎల్. సి. నం. 1 డివిజన్, అమరావతి, హోస్పేట (పి.ఓ.) — టి. ఎస్. ఎన్. మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

నిరాటంక ప్రయాణము కాయ్ ఏర్‌వేస్ ఇంటర్ నేషనల్

కంగూను, కోలంబోపురు, కదిపర మూర్ప్రాప్య స్థలములకు

మంగళవారం, గురువారం, శనివారం ప్రొద్దుక కలకత్తానుండి బయలుదేరును.

టిక్కెట్లకు:

కాయ్ ఏర్‌వేస్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్

C/o యునైటెడ్ కెరియర్ సర్వీసెస్

షఫీయా ఛేంబర్స్, 7, సెకండ్ లైను బీచ్, మద్రాసు

లేక

స్కాండినేవియన్ ఏర్‌లైన్స్ సిస్టమ్.

16, పార్క్ స్ట్రీట్, కలకత్తా-16.

ప్రకటన

జాచేపల్లి (గుంటూరు జిల్లా)లో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ పి. ఎస్. రామమూర్తి గారిని మా స్టాకిస్టు ఏజంటుగా నియమించితిమి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

శుభవార్త

దీర్ఘశోగవైద్యులు, రావూస్ ప్రొడక్ట్సు గుంటూరునుండి డా॥N. S. రావుగారు ఈ దిగువపోట్లలో ముకాం చేయుదురు.

నెల్లూరు: సెప్టెంబరు 1, 2, 3 వ తేదీలు లాడ్జి (బోర్డింగ్ & లాడ్జింగ్)

మద్రాసు: సెప్టెంబరు 2, 3 విజయ లాడ్జి, 236/240, సైదాపేట్ బజార్, ఉ॥ 9 గం॥ 4 గం॥ మధ్య సంప్రదించండి. సంప్రదించుటకు మాత్రం. ఫీజు రు. 5/-

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956, లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆక్టుద్వారా స్థాపింపబడినది), మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు I. H. O. యూనిట్ హిందూస్థాన్ ఐడియల్ : శ్రీకాకుళంజిల్లా, పోంపేట కాపురస్తులు ఎం. సాయిరామూర్తి, జనరల్ మర్చంటు జీవితమునుపై హిందూస్థాన్ ఐడియల్ ఇన్సురెన్సుకం పేసీ జారీ చేసిన 76020905 నెంబరు పాలిసీ పోయిన దని నోటీసు వచ్చినందున, యీ ప్రకటన ఆదీలగాయతు ఒక సెలలోగా ఆక్షేపణలు రానంతట డూప్లికేటుపాలిసీ జారీ చేయబడును. ఆర్. సోమన్న, డివిజనల్ మేనేజరు, మచిలీపట్నం, 30-8-60.

మద్రాస్ సిటీ సివిల్ కోర్టు
O. S. No. 912/1960

వాది: సిని లిథో వర్క్సు (ప్రతివాదులు. జయశ్రీ ఫిలింస్ మరి ముగ్గురు.

1. జయశ్రీ ఫిలింస్, 30, రామానుజం వీధి, టి. నగర్, మద్రాసు-17, 1వ ప్రతివాది (2) చోడే రంగారావు, పార్టనర్ జయశ్రీ ఫిలింస్, ఎండగండి, రామచంద్రపురం తా॥ (తూ.గో. జిల్లా) 4 ప్రతివాది.

1 వ ప్రతివాది జయశ్రీ ఫిలింస్ ఎం. వి. ఆర్. కే. కొండలరావు పేరుమీద 6-4-57 వ్రాసియిచ్చిన ప్రామిసరీ నోటు మొత్తమునకు పూచీదారుగా వున్నందు వలన వాది ఎం. ఆర్. కే. కొండలరావుకు చెల్లించిన మొత్తము రు. 8200 రాబట్టుకొన దాఖలుచేసిన పై దావా ప్రతివాది VI వ అసిస్టెంటు జడ్జియెదుట హాజరగు నిమిత్తం 7-9-60 తేదీ ఉ॥ 10-30 గంటలకు వాయిదావేయబడినది

కె. వి. నరసింహారావు,
వాదుల అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

హిందూమతదేవాదాయధర్మాదాయ చట్టము 1951. చట్టముక్రింద కర్నూలు జిల్లా, కర్నూలుతాలూకా, కర్నూలు టౌనునందలి శ్రీ రామసింగ్ ధర్మము సక్రమంగానడుపడం లేదనున నోటీసు.

హోమ్ (ఎండోమెంట్స్-II) శాఖ. G. O.(M. S.)No. 1568.21-7-60.

నోటిఫికేషన్

కర్నూలుజిల్లా, కర్నూలుతాలూకా, కర్నూలు టౌనులో "శ్రీ. రామసింగ్ చారిటీస్" అనే ధర్మాదాయము యొక్క నిర్వహణయందు యీ క్రింది షెడ్యూలులో వివరించిన క్రమరాహిత్యములున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు విన్నపములు అందినందువలనను సదరు ధర్మాదాయసంస్థ సక్రమంగా నిర్వహింపబడుటలేదని ప్రభుత్వమునకు తగిన కారణము లున్నందునను, సదరు ధర్మాదాయ సంస్థ సక్రమముగా నిర్వహింపబడుటకై (1951 మద్రాసుఆక్టు XIX), 1951మద్రాసుహిందూమత దేవాదాయ, ధర్మాదాయ చట్టమును, సదరుచట్టము క్రిందిచేసినదానిబంధనలన్నియు వర్తింపజేయుట అవసరమని ప్రభుత్వమున నమ్మకం కలిగినందునను, సదరుచట్టములోని సెక్షన్ 8 సబ్ సెక్షన్ (1) ననుసరించి తమకు సంక్రమించిన అధికారమును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు సదరు చట్టమును, చట్టముక్రింది నిబంధనలన్నియు పైధర్మాదాయమునకు వర్తింపజేయగోరుచున్నారు గావ.

పైచట్టములోని సెక్షన్ (8) సబ్-సెక్షన్(1)యొక్క నిబంధనలప్రకారం, సదరుచట్టమును, చట్టముక్రింది చేయబడిన నిబంధనలను, పై ధర్మాదాయమునకు వర్తింపజేయుటకు ఎవ్వరైనా తగిన కారణములు కలిగినందువలన, పై నోటీసు తేదీ జారీచేయ్యదానికి 1960 అక్టోబరు 30 వ తేదీన లేక అంతకు ముందుగా యీ సంస్థపై ఆసక్తి కల వారందరు తెలుపుకోవలసినదిగా యిందువెంట నోటీసు యివ్వడమైనది.

ఆక్షేపణలు మూడుకాపీలుగా అందజేయవలెను.

పై తేదీలోగాలేక తేదీనఆంధ్రప్రదేశ్ హైదరాబాదులోని, హోమ్ (ఎండోమెంట్సు) కార్యదర్శికి అందిన సూచనలన్నియు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఆలోచింపబడును.

డి. రఘురాం,
ప్రభుత్వ ఉపకార్యదర్శి.

హెచ్ యూ లు

1. ట్రస్టు మేనేజమెంటు చేయు వ్యక్తి ట్రస్టుపున్న విషయమే కాదను చున్నాడు.

2. సదరు వ్యక్తి అనేక యేండ్లుగా పదార్థి జరుపుటమానివేసి, ట్రస్టు ఆస్తిని గుర్తినిగోరాగం చేస్తున్నాడు.

3. ట్రస్టు ఆస్తులు యేమాత్రము గమనించుకోబడుటలేదు.

డి. రఘురాం,
ప్రభుత్వ ఉపకార్యదర్శి.

క్రీడారంగం

రష్యాకు 3 స్వర్ణపతకాలు: అమెరికా తొలి పతకం

రెండుసార్లు భగ్నమైన ఈత రికార్డు: ఇటలీకి ఇప్పటికి 5 బంగారుపతకాలు

రోమ్, ఆగస్టు 30: పడవపోటీలలో (కానోయింగ్) రష్యా ప్రప్రథమంగా మూడు స్వర్ణపతకాలు గెలుపొందటం, ఈతలో ఒలింపిక్ రికార్డు అదే పరుసలో రెండుసార్లు భంగిపబడటం, పురుషుల స్ప్రింగ్‌బోర్డ్ డైవింగ్‌పోటీలో అమెరికా ప్రప్రథమంగా స్వర్ణపతకం సాధించటం, 4000 మీటర్ల సైక్లింగ్, స్ప్రింట్ సైక్లింగ్ పోటీలలో ఇటలీ మరో రెండు బంగారుపతకాలు కైవసంచేసుకోవటం, కెన్యా భారతీయ హాకీజట్టు జర్మనీని ఓడించటం, భారత, ఫ్రాన్సుల ఒలింపిక్ ఫుట్‌బాల్‌జట్లపోటీ డ్రా కావటం నిన్నటి ఒలింపిక్ పోటీలలో చెప్పుకోదగిన విశేషాలు.

ఈతలో ఒలింపిక్ రికార్డు నిన్న అదే పరుసలో రెండుసార్లు భంగంపడ్డది.

మొదట 100 మీటర్ల స్త్రీల బటర్‌ఫ్లై (సీతాకోక చిలుక) పోటీలో 17 ఏళ్ళ అమెరికన్ బాలిక కారోలిన్‌షూలర్ 1 నిమిషము 9.8 సెకండ్లలో ఈది, 1956 లో జరిగిన మెల్బోర్నస్ పోటీలలో షెల్లీబాన్ (అమెరికా) స్థాపించిన 1 నిమిషము 11 సెకండ్లరికార్డును అతిగమించింది.

షూలర్ తరువాత ద్వితీయస్థానంలో జానిస్ అండ్రూ (ఆస్ట్రేలియా) ఆ దూరాన్ని 1 నిమిషము 10.8 సెకండ్లలో ఈదివేసింది. మేరియన్ హీమ్‌స్కర్క్ (హాలండ్) తన పరుసలో ఈ దూరాన్ని అంతేకాలంలో ఈది అండ్రూతో సరిసమానం అయింది.

సైనల్స్ నేటిరాత్రి జరుగునవి.

కానోయింగ్ (పడవ) పోటీలలో రష్యన్లు మూడు స్వర్ణపతకాలు సంపాదించి ఒలింపిక్స్‌లో తమస్థానాన్ని పటిష్టం చేసుకున్నారు. ఈ పోటీలు ఆల్ బోసరస్సులో జరిగాయి.

ఆంటోనినా సెరిబిరా (రష్యా) స్త్రీలసింగిల్ కయాక్ పోటీలో ప్రప్రథమంగా ఒకబంగారుపతకం సాధించింది. ఈ పోటీలో కారీనా కెనా (జర్మనీ)కి రజతపతకము, జెనియాలా వాల్‌కోవియన్ (పోలెండ్)కు కాంస్యపతకము లభించాయి.

డెన్మార్కుకు స్వర్ణపతకం

పెయ్యింటర్ల పురుషుల సింగిల్స్ కయాక్‌లో ఇ. పోల్‌సన్ (డెన్మార్క్) స్వర్ణపతకం సాధించారు.

రజతపతకం బి. కోలోపీకి దక్కింది.

పురుషుల కయాక్ డబుల్స్‌లో స్వీడన్ బంగారు పతకాన్ని గెల్చుకున్నది.

పురుషుల పెయ్యింటర్ల కెనడియన్ సింగిల్స్‌లో యస్. జి. పార్టిస్ (హంగరీ) స్వర్ణపతకం గెలుపొందారు.

జి. ఫ్రెడ్రిక్‌సన్ కాంస్యపతకం తీసుకున్నారు.

పురుషుల కెనడియన్ డబుల్స్ జాబితాకు బంగారు పతకం రష్యాకు వెళ్లింది.

ఈ పోటీలో రజతపతకం రష్యాకు, కాంస్యపతకం రుమేనియాకు లభించాయి.

పురుషుల స్ప్రింగ్ బోర్డ్ డైవింగ్ పోటీలో గెరీటోబియన్ ద్వారా అమెరికా తన తొలి స్వర్ణపతకాన్ని సాధించింది. 1920 ఒలింపిక్ పోటీల లగాయతు ఈ పోటీని అమెరికాయే వరుసగా గెల్చుకుంటూ వస్తున్నది.

100 మీటర్ల ఫ్రీ స్టయిల్ ఈత: ఆస్ట్రేలియాకు స్వర్ణపతకం

స్త్రీల 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ ఈత పోటీలో డాన్‌ఫ్రేజర్ (ఆస్ట్రేలియా) స్వర్ణపతకం సాధించింది.

సైకిల్ పోటీలలో ఇటలీకి 2 స్వర్ణపతకాలు

ఒలింపిక్ 4 వేల మీటర్ల సైక్లింగ్ టీమ్‌పర్సూట్ బంగారు పతకాన్ని ఇటలీ అనుకున్నట్లే గెల్చుకున్నది.

స్ప్రింట్ సైక్లింగ్ ఒలింపిక్ స్వర్ణపతకాన్ని మూడా ఇటలీ సైక్లిస్ట్ కాంటిగ్నా అర్జోనీ సాధించారు.

లోగడ సాధించిన మూడు స్వర్ణపతకాలతో ఇటలీ ఇప్పటికి మొత్తం అయిదు బంగారు పతకాలను సాధించింది. ఈ అయిదూ మూడా సైక్లింగ్‌లో వచ్చినవే.

ఇందులో జర్మనీకి రజతపతకము, రష్యాకు కాంస్యపతకము దక్కాయి.

ఫ్రాన్స్‌తో ఫుట్‌బాల్ పోటీలో భారత జట్టు డ్రా

జర్మనీపై కెన్యా భారతీయ జట్టు విజయం: పోలెండ్ పై పాక్ గెలుపు

రోమ్, ఆగస్టు 30:

రాత్రి జరిగిన ఒలింపిక్ ఫుట్‌బాల్ పోటీలో భారత జట్టు ఫ్రాన్స్‌తో 1-1 గోలులతో డ్రాచేసుకోవడం దురదృష్టమని చెప్పవలసి ఉంది.

విశ్రాంతి సమయానికి ఎటూ గోలు కాలేదు. 72-వ నిముషంలో భారత రెట్‌వింగ్ ఆటగాడు కెవర్జీ గోలు చేయగా 88-వ నిముషంలో ఫ్రాన్సు ఇన్‌సైడ్ రైట్ పాయింకస్ ఆ గోలు తీర్చివేశారు.

గ్రోసెటోవద్ద జరిగిన ఈ పోటీలో భారతీయులు అద్భుతంగా ఆడారు. వారు ఈ పోటీ గెలవకపోవడం నిజంగా దురదృష్టమనే చెప్పాలి.

భారత ఆటగాళ్లు మొదటి నుంచి చివరివరకు చాలా చక్కగా ఆడి హంగరీమీద ప్రదర్శించిన తన నైపుణ్యాన్ని ధ్రువపరచు కున్నారు. వారి ఆట శాస్త్రీయపద్ధతిలో నడిచింది. ఆటస్థలం (ఫీల్డు) మధ్యలో బంతిని బాగానే ఉరికించారు. అయితే తమ దాడిని విజయవంతముగా ముగించటానికి కావలసిన చాకచక్యము సమయజ్ఞత వారిలో లోపించాయని చెప్పవలసి వుంది. యీ లోపమే వారి విజయానికి ప్రతిబంధకమైంది. ఎందుచేతనంటే ఫ్రాన్స్, భారతదేశం చేసిన గోలును తీర్చి సరిసమానం చేయటానికి సరిగా ఒక్క నిముషం ముందు, కెవర్జీ ఇంకో గోలు కొట్టి, 2-0తో పైచేయికావల అద్భుతమైన అవకాశాన్ని పోగొట్టారు. ఇన్‌సైడ్ రైట్ సుందరరాజ్ పంపిన చక్కని బంతిని గోలులోకి తన్నటానికి ఆయన అనవసరంగా జాప్యం చేశారు.

ఈ వృథా కాలయాపన మూలంగా ఫ్రాంచి గోలుకీపరు బాట్‌స్టింగ్ భారతీయుల ముందుకు చొరబడి, గోలు కాకుండా చేసుకోవటానికి అవకాశం చిక్కింది. లేకపోతే ఖచ్చితంగా గోలు కావలసింది.

ఫ్రాంచి వారిలో గాడిచేసి సామర్థ్యం కంటె రక్షణ పాటవం గొప్పదని చెప్పాలి.

కెన్యా భారతీయ హాకీ జట్టు విజయం

కెన్యా తాలూకు భారతీయ హాకీ జట్టు 1-0 తో జర్మనీని ఓడించటం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. కెన్యా జట్టులోని వారంతా భారతీయులే.

జర్మన్లు బరోపాలోని ప్రధాన శ్రేణి హాకీ జట్టులలో ఒకరుగా గుర్తింపు కెక్కారు.

పోలెండ్‌పై పాకిస్తాన్ గెలుపు

పాకిస్తాన్ హాకీజట్టు 8-0 గోలులతో పోలెండ్‌ను అవలీలగా ఓడించివేసింది. విశ్రాంతి సమయానికి 4-0 తో పాకిస్తాన్ పైచేయిగా ఉంది.

పాకిస్తానీలు క్రిందటివారం ఆస్ట్రేలియాను 8-0 గోలులతో ఓడించి యున్నారు.

పతకాల వివరాలు

దేశం	స్వర్ణ	రజత	కాంస్య
ఇటలీ	5	1	11
రష్యా	5	1	4
జర్మనీ	2	7	1
ఆస్ట్రేలియా	2	0	0
అమెరికా	1	4	0
హంగరీ	1	3	2
బ్రిటన్	1	0	2
స్వీడన్	1	0	1
డెన్మార్క్	1	0	1
బెల్జియం	0	1	0
పోలెండ్	0	0	2
బ్రాజిల్	0	0	1
మెక్సికో	0	0	1
రుమేనియా	0	0	1

ఒలింపిక్ విశేషాలు

400 మీటర్ల పందెంలో మిల్టాన్‌సింగ్ (భారతదేశం) స్వర్ణపతకం సాధించటానికి ఇంకా అవకాశం ఉన్నట్లు అమెరికా సహాయశిక్షకుడు శ్రీ విన్స్ రీర్ చెప్పారు.

భారత అథ్లాట్యోతి అయిన మిల్టా రోమ్‌కు వచ్చిన లగాయతు రోజూ గంటా గంటన్నర సేపు ప్రాక్టీసు చేస్తున్నారు.

స్ప్రింటర్ తిలక్‌రాజ్ కూడ ఒక్కరు మినహా మిగతా భారతీయ అథ్లెటిక్సు అందరూ తమ తమ పోటీలలో పాల్గొనటానికి అర్హులుగానే ఉన్నారు.

కొత్తబూట్లు కరవటం మూలంగా పడ్డ పుండ్లతో జోషీ బాధ పడుతున్నారు.

* * *

క్రీడలు, అథ్లెటిక్సులపై 1920 నుంచి గ్రంథరచన కొనసాగిస్తూ ఉన్న బొంబాయి క్రీడావర్తకుడు పరీ వాలాకు, ఫీల్డ్ అండ్ ట్రాక్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు "బరోయిస్ డిస్పోర్ట్" అనే అవార్డు బహుమతి బహూకరించారు.

* * *

తగలబ్బ తమ తమ బృందాలకు శిక్షణ ఇస్తున్న ఒలింపిక్ శిక్షకులు రాత్రిళ్లు నర్సులుగా మారుతున్నారు. రాత్రిపూట కప్పుకోకుండా నిద్రిస్తున్న అథ్లెట్లకు వీరు దుప్పట్లు కప్పుతున్నారు. అట్లా కప్పకపోతే, పగలల్లా మటుమాటలాడే ఎండకు మాడి ఉన్న అథ్లెట్లకు రాత్రిళ్లు 60 డిగ్రీల ఉంటున్న ఉష్ణోగ్రతలో ఎక్కడ జైత్యం చేసుకొస్తుందోనని వారిభయం.

* * *

అథ్లెట్లతో మరీ అతి దగ్గరగా ఉంటున్న దాదాపు అరడజనుంది ఒలింపిక్ టీమ్‌కలను (హాస్టెల్సు) బర్మింగ్‌హామ్ వార్త ఒలింపిక్ గ్రామాన్ని యాత్రగా కలచివేసింది.

రోమ్‌కు వచ్చిన అథ్లెట్లకు ప్యాకేజీ టికెట్సు, వారికి వసరం అంతా చూసి పంపటానికి, వారికి ఉన్నారు.

పతకాల వివరాలు

దేశం	స్వర్ణ	రజత	కాంస్య
ఇటలీ	5	1	11
రష్యా	5	1	4
జర్మనీ	2	7	1
ఆస్ట్రేలియా	2	0	0
అమెరికా	1	4	0
హంగరీ	1	3	2
బ్రిటన్	1	0	2
స్వీడన్	1	0	1
డెన్మార్క్	1	0	1
బెల్జియం	0	1	0
పోలెండ్	0	0	2
బ్రాజిల్	0	0	1
మెక్సికో	0	0	1
రుమేనియా	0	0	1

ఒలింపిక్ విశేషాలు

400 మీటర్ల పందెంలో మిల్టాన్‌సింగ్ (భారతదేశం) స్వర్ణపతకం సాధించటానికి ఇంకా అవకాశం ఉన్నట్లు అమెరికా సహాయశిక్షకుడు శ్రీ విన్స్ రీర్ చెప్పారు.

భారత అథ్లాట్యోతి అయిన మిల్టా రోమ్‌కు వచ్చిన లగాయతు రోజూ గంటా గంటన్నర సేపు ప్రాక్టీసు చేస్తున్నారు.

స్ప్రింటర్ తిలక్‌రాజ్ కూడ ఒక్కరు మినహా మిగతా భారతీయ అథ్లెటిక్సు అందరూ తమ తమ పోటీలలో పాల్గొనటానికి అర్హులుగానే ఉన్నారు.

కొత్తబూట్లు కరవటం మూలంగా పడ్డ పుండ్లతో జోషీ బాధ పడుతున్నారు.

* * *

క్రీడలు, అథ్లెటిక్సులపై 1920 నుంచి గ్రంథరచన కొనసాగిస్తూ ఉన్న బొంబాయి క్రీడావర్తకుడు పరీ వాలాకు, ఫీల్డ్ అండ్ ట్రాక్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు "బరోయిస్ డిస్పోర్ట్" అనే అవార్డు బహుమతి బహూకరించారు.

* * *

తగలబ్బ తమ తమ బృందాలకు శిక్షణ ఇస్తున్న ఒలింపిక్ శిక్షకులు రాత్రిళ్లు నర్సులుగా మారుతున్నారు. రాత్రిపూట కప్పుకోకుండా నిద్రిస్తున్న అథ్లెట్లకు వీరు దుప్పట్లు కప్పుతున్నారు. అట్లా కప్పకపోతే, పగలల్లా మటుమాటలాడే ఎండకు మాడి ఉన్న అథ్లెట్లకు రాత్రిళ్లు 60 డిగ్రీల ఉంటున్న ఉష్ణోగ్రతలో ఎక్కడ జైత్యం చేసుకొస్తుందోనని వారిభయం.

* * *

అథ్లెట్లతో మరీ అతి దగ్గరగా ఉంటున్న దాదాపు అరడజనుంది ఒలింపిక్ టీమ్‌కలను (హాస్టెల్సు) బర్మింగ్‌హామ్ వార్త ఒలింపిక్ గ్రామాన్ని యాత్రగా కలచివేసింది.

రోమ్‌కు వచ్చిన అథ్లెట్లకు ప్యాకేజీ టికెట్సు, వారికి వసరం అంతా చూసి పంపటానికి, వారికి

సౌకర్యంగా ఉంటేట్లు చూడటానికి వీరు నియమితులైనారు.

* * *

గుజరాత్, తూర్పు ఆఫ్రికాల క్రికెట్ పోటీ డ్రా

నైరోబీ, ఆగస్టు 30: గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తాలూకు ప్రెసిడెంట్ XI జట్టుకు, దక్షిణ తూర్పు ఆఫ్రికా XI జట్టుకుమధ్య నడిచిన తొలి అనధికారపోటీ నిన్న ఇక్కడ డ్రాలో అంతమైంది.

మొదటిస్కోరు: తూర్పుఆఫ్రికా XI కొంగటి ఇన్నింగ్స్: 139. కెం పి ఇన్నింగ్స్: ఎనిమిది వికెట్లకు 256 పరుగులు.

గుజరాత్ XI మొదటి ఇన్నింగ్స్: 201.

రెండవ ఇన్నింగ్స్: ఒక వికెటుకు 105 పరుగులు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7,
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

గురువారం, సెప్టెంబరు 1:

హైదరాబాద్-(ఎ)
(405.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6 40 (విజయవాడనుండి రిలే) 7-15 విజయవాడలలిత 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మార్చ్‌టూన్స్ 8-35 సుబ్బు సంగీత్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-30 (విజయవాడనుండి రిలే) 2 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 (విజయవాడ నుండి రిలే).

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీ శ్రోతలకు 7-15 ఏ. మాత్యూస్: ఘజల్ 7-30 డి. వెంకటావధాని 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వారా వాహిని 8-40 విరామ సంగీతం 8-45 కుమార్ పిస్సే: ఖయాల్ చంద్రశేఖర్ 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ బలే 11-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)
(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ బలె.

మ॥ 12-30 ఎ బలె 1 బాగీశ్వరీ నారాయణ్ 1-30 ఎ బలె 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 వాణీశ్వరీ నారాయణ్ 3-45 ఎ బలె.

సా॥ 6 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ బలె 9-15 లలిత్ సంగీత్ 9-30 (విజయవాడనుండి రిలే) 10 కుమార్ పిస్సే: 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-15 నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-15 హిందీ వా.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-00 నాదస్వరం 1-30 రేడియో కళాశాల 3-30 పేలువు 3-45 మాధ్యమిక పాఠశాలలకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 హైదరాబాద్ బలె 7-45 (మద్రాసునుండి రిలే) 8-30 ఢిల్లీ బలె 8-40 లలిత సంగీతం 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 జాతీయ కార్యక్రమము 10-00 ఉపపరిణామమునుండి పాటలు 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-15 త. వా. 7-15 డి. పట్టమ్మాళ్ 8-00మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1-00 మ

క్షామ నివారణ చర్యలకు రాష్ట్రస్థాయిన సంఘం ఏర్పాటు

కృషిక్ సమాజ్ నిర్ణయం: కేంద్రం 10 కోటి రూ

ఇవ్వాలని తిమ్మారెడ్డి, చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 9: వర్షాభావంవలన రాష్ట్రంలో ఏర్పడిన క్షామమును ఎదుర్కొనుటకు రాష్ట్రస్థాయిలో ఒక సంఘము ఏర్పాటుతో సహా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కృషిక్ సమాజ్ నిశ్చయించారు.

నేడు జరిగిన వ్యవసాయ విషయక గోష్ఠిలో రాష్ట్ర ప్రభుత్వము వద్దకు రాయబారము పెట్టుటకు తొమ్మిది మందితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సంఘంలో శ్రీయుతులు పి. తిమ్మారెడ్డి, డా. రుక్మిణి చెన్నారెడ్డి, కొంచనపల్లి వెంకటరావు, కె. విజయ భాస్కరరెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, బి. ముత్యాలరావు, జి. రఘోత్తమరెడ్డి సభ్యులుగా వున్నారు.

ఈ సంఘం సెప్టెంబరు 15 లేదీన విస్తృత సంఘం ఏర్పాటుచేసే నిమిత్తం హైదరాబాద్‌లో సమావేశమవుతారు.

రాష్ట్రంలో తీవ్ర పరిస్థితి ఎర్పడినందుకు ఆందోళన వ్యక్తం చేసి గొప్పి ప్రజలు కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము ఏకమై దీనిని ఎదుర్కొనాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి పరిస్థితి తీవ్రంగానే వున్నదని అన్నారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనుటకు కనీసం రు 10 కోట్లు సహాయం చేయాలని శ్రీ పి. తిమ్మారెడ్డి, డాక్టరు చెన్నారెడ్డి కేంద్రాన్ని కోరారు.

మీర్ అహమ్మద్ అలీఖాన్ పరిస్థితిని యుద్ధ ప్రాతిపదికన ఎదుర్కొనాలన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వం ఒక్కటే ఈ పరిస్థితిని ఎదుర్కొన జాలదని, ప్రజల సహకారం కూడా వుండాలనిఅన్నారు.

1875 తరువాత ఇంత తీవ్రపరిస్థితి ఏర్పడలేదని మాజీమంత్రి శ్రీ కె. కోటిరెడ్డి అన్నారు.

క్షామ నివారణకు ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలని, రష్యనుండి ఆహారధాన్యాల ఎగుమతిని నిలిపివేయాలని రిజర్వుబ్యాంకు నుండి అప్పుపొందుటకు వీలుగా తెలంగాణాలోని సహకార బ్యాంకులకు హామీ వుండాలని పంటల భీమా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పక్షాలు సూచనలు చేశారు.



అనంతపురం అడిషనల్ జడ్జి శ్రీ వి. కామేశ్వరరావు గుంతకల్లు పెంచికోర్టుకు ఈమధ్య ప్రారంభోత్సవం జరిపారు. కోర్టు అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్యను, సభ్యులు శ్రీయుతులు రాయుప్పు, ఆర్. సుబ్బారెడ్డి, పి బాలసుబ్బయ్య, శ్రీ కే. సి. రామప్ప, డాక్టర్ గంగాధర్, సన్నేసాహెబ్, శ్రీమతి పరలత్మమ్మలను చిత్రంలో చూడవచ్చు.

పరిశ్రమల అభివృద్ధి

ఆంధ్రాబ్యాంకు తోడ్పాటు: గుంటూరు సన్నాహసభలో డైరెక్టర్ల వాగ్దానం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఆగస్టు 22: ఆంధ్రబ్యాంకు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు పల్లపల్లి రాజా శ్రీ బి. శివరామ ప్రసాద్ (ఎం. ఎల్. ఏ.), ఇతర డైరెక్టర్ల గౌరవార్థం నిన్న సాయంకాలం వాణిజ్య మండలి భవనంలో విందు జరిగింది. పలువురు పురప్రముఖులు, వ్యాపారస్తులు ఈ విందుకుహాజరైనారు.

విందు అనంతరం జరిగిన సభకు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. మండలి అధ్యక్షులు శ్రీ మద్దిశుదర్శనం స్వాగతవచనం చెప్పారు. శ్రీ కారంచెట్టి సాంబశివరావు సభాకార్యక్రమాన్ని వివరించారు. పల్లపల్లి రాజా చిత్రపటాన్ని గుంటూరుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేదూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. శ్రీమద్దిశుదర్శనం మాట్లాడుతూ యీ మండలి భవనం ఆంధ్రబ్యాంకు సహాయంతో నిర్మించారని, శ్రీ పల్లపల్లిరాజా యీమండలికి ప్రధాన జీవన సభ్యులని, జీవన సభ్యుల చిత్రపటాలు యీమండలి భవనంలో ఆవిష్కరించడం ఆచారమని వివరించారు. ఆంధ్రబ్యాంకు సమర్థతతో నిర్వహించబడుతున్నదని, ప్రజాభిమానాన్ని, పున్నతాధికారుల మన్ననను పొందినదని వివరించారు.

సభాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రసంగిస్తూ ఆంధ్ర అనేచోటల్లో ఏసంస్థ స్థాపించినా అది హెచ్చుకాలం వర్ధిల్లదనేఅపవాదాన్ని ఆంధ్రబ్యాంకు పరిహరించి పెట్టినందు, సామర్థ్యంవల్ల తొలగిపోయిందని ప్రశంసించారు. శ్రీ తెల్లాకుల జాలయ్య (ఎం. ఎల్. ఏ.) బ్యాంకు డైరెక్టర్లను అభినందించారు. చిన్న వ్యాపారులకు చిన్న మొత్తాలు అప్పుగాయిస్తే బ్యాంకుఇంకా సుఖవృద్ధి పొందగలదన్నారు. శ్రీ దేశిరాజు హనుమంతరావు బ్యాంకులు గ్రామాలకు విస్తరించాలని, రైతులకు అప్పులుయిచ్చి ఆంధ్రప్రజా సామాన్యపు ఆర్థిక పెట్టవానికి దోహదమివ్వాలని సూచించారు. శ్రీ కర్నూపరపు రామకృష్ణమూర్తి శాస్త్రి పారిశ్రామికాభివృద్ధికి ఆంధ్రబ్యాంకు సహాయపడాలని కోరారు.

శ్రీ మేదూరి నాగేశ్వరరావు పల్లపల్లి రాజా చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ అయన నిరాడంబరులు, అతి భూమ్యులు, ఉదారులని ప్రశంసించారు. అనేక పరిశ్రమలు, ప్రజాహిత సంస్థలు నెలకొల్పారన్నారు. శ్రీయుతులు పల్లపల్లి రాజా, మేనేజింగ్ డైరెక్టరు శ్రీ తాడేపల్లి శ్రీరాములు, డైరెక్టర్లు శ్రీయుతులు రామాచారి, కె. దత్తుగార్లు సమాధానమిస్తూ సభ్యుల సూచనలకు కృతజ్ఞతలు చెల్లించారు. ఆంధ్రలో పెద్ద పరిశ్రమల స్థాపనకు, నిర్వహణకు ఆంధ్రబ్యాంకు అండగా వుంటుందని, బర్మా పాకిస్థాన్ వ్యాపారానికి అవసరమైన విదేశీమారకం విషయంలో కూడా త్వరలో ఒకనిర్దిష్టమైన నిర్ణయం తీసుకొని కొంత ముందుకు పోదలచామని ప్రకటించారు. శ్రీ ఆర్. వెంకటసుబ్బారావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

హిందూకళాశాల హాస్టలు

హిందూకళాశాల హాస్టలు సంఘ ప్రారంభోత్సవం నిన్న సాయంకాలం హాస్టలు ఆవరణలో అతి వైభవంగా జరిగింది. శ్రీ వత్సవ (విజయవాడ రేడియో ప్రోగ్రాం ఆఫీసర్) ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ వెంపటి పురుషోత్తం (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు. శ్రీ జి. వి. సుబ్బారావు (బారెన్) స్వాగతం చెప్పారు. శ్రీ అమరేంద్ర అతిథులను పరిచయం చేశారు.

హాస్టలు విద్యార్థుల ఇంగ్లీషు నక్షత్ర పోటీలకు శ్రీ టి. వి. జి. కృష్ణమూర్తి, తెలుగుకు శ్రీ ఎం. కాపిరాజు రోలింగ్ కప్పులు బహూకరించారు. ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారావు ఆ బహుమతులు స్వీకరించారు. కార్యదర్శి శ్రీ డి నారాయణరావు వందన సమర్పణ చేశారు.

గుమస్తా ఉద్యోగానికి పంచాయతీఅధ్యక్షుని ఆర్జీ

ఒంగోలు, ఆగస్టు 20: లోబర్ డివిజన్ కురుస్తా ఉద్యోగానికి గాను ఒంగోలు తాలూకా మంచికలపూడి పంచాయతీ అధ్యక్షుడు సుబ్బయ్య పట్టభద్రులకు ఆర్జీ పెట్టుకున్నారు. ఆయన ఇక్కడ పన్నిన ఆగ్రహాలు విధ్వంసం సంఘం మంగు హాస్టల్ వారు గుమస్తా ఉద్యోగం లేక పంచాయతీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయగలరని తాయన వారికి చెప్పారట. (స్వ. వి.)

అహింస ద్వారానే చైనా నెదుర్కోవాలి

శ్రీ టాటమ్ సలహా

మధురై, ఆగస్టు 27: ఉత్తర సరిహద్దు రక్షణ విషయంలో భారతదేశం అహింసా విధానానికి మారుగ బడ్జెటును పెంచుతున్నదని, చైనా ఆక్రమణను ఎదుర్కొనేందుకు అహింసా విధానం మాత్రమే మంచిదని అంతర్జాతీయ యుద్ధనిరోధక వ్యవస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్లోటాటమ్ నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో విమర్శలూర్వకంగా అన్నారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనుటకు కనీసం రు 10 కోట్లు సహాయం చేయాలని శ్రీ పి. తిమ్మారెడ్డి, డాక్టరు చెన్నారెడ్డి కేంద్రాన్ని కోరారు.

మీర్ అహమ్మద్ అలీఖాన్ పరిస్థితిని యుద్ధ ప్రాతిపదికన ఎదుర్కొనాలన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షోపన్యాసంలో ప్రభుత్వం ఒక్కటే ఈ పరిస్థితిని ఎదుర్కొన జాలదని, ప్రజల సహకారం కూడా వుండాలనిఅన్నారు.

1875 తరువాత ఇంత తీవ్రపరిస్థితి ఏర్పడలేదని మాజీమంత్రి శ్రీ కె. కోటిరెడ్డి అన్నారు.

క్షామ నివారణకు ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలని, రష్యనుండి ఆహారధాన్యాల ఎగుమతిని నిలిపివేయాలని రిజర్వుబ్యాంకు నుండి అప్పుపొందుటకు వీలుగా తెలంగాణాలోని సహకార బ్యాంకులకు హామీ వుండాలని పంటల భీమా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పక్షాలు సూచనలు చేశారు.

దక్షిణాఫ్రికాలో 81 మంది భారతీయుల అరెస్టు

రాజ్యసభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29. దక్షిణాఫ్రికాలో భారతీయసంతతికి చెందిన 81 మందిని అరెస్టు చేశారని వార్తలు వెలువడినట్లు శ్రీ నెహ్రూ రాజ్యసభలో తెలియజేశారు. అత్యవసర పరిస్థితి త్వరలో అంతం కానున్నందున వీరంతా విడుదలకాగలరని ఆశిస్తున్నామన్నారు.

టిబెటన్ శరణార్థులు

హిమాచల ప్రదేశ్‌లోకి జూన్, జులైలలో 604 మంది టిబెటన్ శరణార్థులు ప్రవేశించినట్లు ఉపవిదేశాంగ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు. ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ వీరికి అక్కడే పునరావాసం కల్పిస్తున్నామని భాషా విషయక మైన, తదితర చిక్కులున్నందున వీరిని ఇష్టం వచ్చినట్లు తిరుగనివ్వటం ప్రభుత్వానికి సమ్మతం కాదని చెప్పారు.

పాకిస్తాన్‌కు ముద్రాసు వర్తకుని డబ్బు

ముద్రాసు వర్తకుడు కాశీం ఆలీ తన మూడుభవనాలు అమ్మినమాట నిజమే కాని, ఆడబ్బు పాకిస్తాన్‌కు చేర్చిన వార్తమాత్రం అందలేదని శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రికి చెప్పారు. భవనాలు అమ్మగా రు 751 వేలు వచ్చిందనీ, కాశీం ఆలీ పాకిస్తాన్‌కు వెళ్ళిపోయాడనీ శ్రీ శాస్త్రి సూచించారు కాని శ్రీ దేశాయ్, భవనాల అమ్మకంవల్ల రు 240 వేలూ తిరిగి వచ్చిందని, వ్యాపారం, ఏజెన్సీ, లైసెన్సు అమ్మగా రు 249 వేలు వచ్చిందనీ సమాధానమిచ్చారు.

చైనా పునర్నిర్మాణం అనే మాసపత్రిక మార్చి నెల సంచికను నిషేధించి, దానిప్రతుల జప్తుకు చర్యలుతీసుకున్నట్లు దేశీయాంగ మంత్రి తెలిపారు. అందులో భారత వ్యతిరేక ప్రచారం జరిగిందా? అని శ్రీ అన్వారీ అడుగగా అవునని మంత్రి జవాబిచ్చారు.

విద్యుత్ కొలిమి

ఇయలూరి వద్ద ఉక్కు కాస్టింగ్సు తయారీకి గాను ఒక నిగ్యత్ కొలిమిని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని గనులశాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

తృతీయ ప్రణాళికదృష్ట్యా దేశంలో కొలిమిలములు అమర్చడానికి అనుమతించే విషయం పరిశీలనలో ఉన్నదని వివరించారు.

తిమ్మయ్య జీవిత చరిత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 27: జనరల్ తిమ్మయ్య(సైన్యాధిపతి)జీవిత చరిత్రపై చేసిన ప్రశ్న పరంపరలకు రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నేడు లోక్ సభలో జవాబిచ్చారు. చాలా గందరగోళం అయింది. సైన్యాధిపతి జీవిత చరిత్రను శ్రీ హంఫ్రీ ఇవాన్స్ (విదేశీ రచయిత) వ్రాశారు. "తిమ్మయ్య—సైనికజీవితము" అన్న పుస్తకము పరిశీలించబడిందని, అందులోని విషయం సైన్యాధిపతినుండి మాత్రమే లభ్యమవుతుందని నిర్ధారణ అయిందని శ్రీ మీనన్ తెల్పారు.

"పుస్తక ప్రచురణలో జనరల్ తిమ్మయ్య రచయితతో సహకరించలేదని, శ్రీ తిమ్మయ్య అనుమతిలేనిదే ప్రచురించబడిందని తెలుస్తున్నది. తిను రిటైర్ అయిన తరువాత వేరే పుస్తకము వ్రాసేందుకై అందజేసిన సమాచారాన్ని ఆధారంగా ఈ పుస్తకము వ్రాయబడినట్లు శ్రీ తిమ్మయ్య ద్వారా తెలుస్తున్నది." అని రక్షణమంత్రి తెల్పారు.

సైన్యానికి సంబంధించిన కీలక విషయాలను ప్రచురించకూడదనే చట్టాన్ని ఈ పుస్తకము ఉల్లంఘించలేదాన్నో అని శ్రీమతి రేణు చక్రవర్తి, శ్రీ తారిక్ ప్రశ్నించారు.

"పుస్తకము దస్టరీత్యా పరిశీలింపబడలేదు. ఈ విషయము నిర్ణయించవలసింది న్యాయ మంత్రిత్వశాఖ. న్యాయశాఖ కొద్దిరోజుల్లో పరిశీలిస్తుంది" అని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

శ్రీ తారిక్: జమ్మూ, కాశ్మీరులను భారతి భూభాగాలుగా కాకుండా చూపే పటాన్ని పుస్తకములో చూచారా?

కృష్ణమీనన్: అల్లపై వున్న పటములో జమ్మూ, కాశ్మీరులు ప్రత్యేకంగా చూపెట్టబడినవి. విదేశాలలో తయారయే పటాలలో గూడా యింతే.

విదేశాంధ్రులకు ప్రత్యేక ప్రసారాలు

ఆకాశవాణి అధికారుల ప్రవాసాంధ్రుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఢిల్లీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన నిన్న జరిగిన ప్రవాసాంధ్ర మహాసభలో విదేశాలలో ఉన్న ఆంధ్రులకొరకు ఆలిండియా రేడియో వారు ప్రత్యేక తెలుగు ప్రసారాలు చేయాలని అభ్యర్థించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ లంకా సత్యం ఈ ప్రసారాల అవసరాన్ని వివరిస్తూ, మారిషస్ దీవులలో 40,000 మంది, ఫిజీ దీవులలో 10,000 మంది, పర్షియన్‌గల్ఫ్, దక్షిణ అరేబియా రాజ్యాలలో 25,000 మంది తెలుగువారు ఉన్నారని పేర్కొనించారు.

పార్లమెంటు వద్ద ప్రదర్శనలు

ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుల నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 29: ఇరు పురు బెంగాలు శాసనసభ్యులతోసహా వంద మంది ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు అస్సాం సంఘటనల మీద కేంద్రప్రభుత్వం వహించిన ఉదాసీనతకు నిరసన తెలియజేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన పార్లమెంటు ముంగు ప్రదర్శనలు జరుతారని అఖిల భారతి ఫార్వర్డ్ బ్లాకు బెంగాల్ శాఖ అధ్యక్షుడు శ్రీ హేమంతకుమార్ బాసూ నేడు ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ఉస్మానియా పటభద్రుల సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29: ఉస్మానియా పట్టభద్రుల వార్షిక సమావేశం సెప్టెంబరు 17, 18 తేదీలలో ప్రదర్శన మైదానంలో జరుగుతుంది. సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభిస్తారు.

ఫ్రెంచి విమానం కూలి 63 గురి దుర్మరణం

డాకర్ వద్ద ఘోర ప్రమాదం

డాకర్ (సెనిగాల్), ఆగస్టు 29: ఎయిర్ ఫ్రాన్స్ సంస్థకు చెందిన సూపర్ కాన్‌స్టలేషన్ విమానం ఒకటి ఇక్కడికి ఒక మైలు దూరంలో సముద్రాన్ని తాకి బ్రద్దలైపోయింది. ఈ విమానంలో 55 మంది ప్రయాణికులూ ఎనిమిదిమంది వైమానికులూ ఉన్నారు. వీరిలో ఒక్కరుకూడా బ్రతికిఉన్నవారు కనిపించలేదు.

డాకర్ రేవు పట్నాను ఆఫ్రికా తీరాన ఉన్న రేవు పట్నము. గతరాత్రి ఫ్రాన్సు నుండి బయలుదేరిన ఈ విమానం బిజెలీ కోస్టు ముఖ్యపట్టణానికి పోతూ డాకర్ రేవులో దిగవలసియుంది. కాని విమానం డాకర్ విమానాశ్రయానికి వచ్చే సమయానికి వాతావరణాన్ని పొమ్మనాలి అవరించింది. ఆకాశమంతా మబ్బులు అలుముకున్నాయి. మబ్బులు భూమికి చాల దగ్గరలో ఉండటంతో కన్నా గించుటకు కానరానిపరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో వాన తీవ్రంగా ప్రారంభమైంది మూడు సర్వాయులు దిగటానికి విమానం ప్రయత్నించింది కాని దక్కలేక పోయింది. అంతలో విమానం మబ్బులలోకి అదృశ్యమైంది అక్కడికి 50 మైళ్ళ దూరంలో ఉన్న అవసర విమానాశ్రయం దగ్గరకు వెళ్తున్నాడని విమానాశ్రయాధికారులు భావించారు. కాని అలా జరుగలేదు. ఆ విమానం దారితెలియని స్థితిలో సముద్రాన్ని ఢీకొట్టి ప్రేలిపోయింది. ఆ తరువాత 60 అడుగుల లోతున ఉన్న సముద్ర గర్భంలోకి దిగిపోయింది.

విమానాలలోనూ పడవలలోనూ, హెలికాప్టర్లలోనూ ప్రమాదానికి లోనైన వారికొరకు గాలించారు. కాని ప్రయోజనం కనిపించిందికాదు.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: నార్తు వీచ్‌రోడ్, మద్రాసు 1.

(స్థాపితం: 1907)

మూలధనము

అనుమతించబడిన ధనము	రు.	1,00,00,000
పంజాబడిన ధనము	రు.	88,60,000
చెల్లించిన ధనము	రు.	82,98,990
రిజర్వు, ఇతర నిధులు	రు.	88,01,884
31-12-59నాటికిడిపాజిట్లు	రు.	46,92,78,211

డిపాజిట్లు

కరెంటు అకౌంటు - సేవింగ్సు - స్యాండ్ - ఫిక్సెడ్ - షార్ట్ టర్మ్ డిపాజిటు - 4.06% వడ్డీ నిచ్చే 3 యేండ్ల బ్యాంక్ స్టాంపులు.

విదేశీ మారకము

అన్ని విధములైన విదేశీ ద్రవ్యమారక వ్యాపారము జరుపును.
లండన్ ఏజెంట్లు: వెస్ట్‌మిన్‌స్టర్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్క్ ఏజెంట్లు: ఫస్ట్ నేషనల్ సిటీ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్
జి. ఎస్. సుందరం, సెక్రటరీ.

ఏలూరు మునిసిపాలిటీ

ఏలూరు మునిసిపాలిటీలో యీ క్రింద తెలిపిన ఉద్యోగములకు తగిన అర్హతలుగల అభ్యర్థులనుండి నిర్ణయించిన ఫారములో (సదరు ఫారము 1టికి రు. 1½ చెల్లించి పొందవచ్చును) దాఖలుచేసిన దరఖాస్తులను 14-9-60 తేదీవరకు మునిసిపల్ కమిషనరుగారిచేగాని లేక వారి డిలిగేట్ చేగాని, దాఖలు చేసికొనబడును. దరఖాస్తులో వయస్సు, కులము, లోగడ అనుభవము తప్పక తెలుపవలెను.

ఉద్యోగం పేరు.	అర్హతలు	జీతం స్కేలు
మెడికల్ ఆఫీసరు ఆయుర్వేద డిస్పెన్సరీ	1. ఎల్.ఐ.ఎం. డిప్లొమా హోల్డర్ చేత	రు. 150-7½-210-10-250.
	2. జి.సి.ఐ.ఎం.	రు. 180-7½-210-10-290-15-350

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా)

కే. సమరేశులు, మునిసిపల్ కమిషనరు.





చక్కెర, సిమెంటు, సైకిళ్ల ఉత్పత్తి, ఖర్చు వివరాల పరిశీలన

త్వరలో ఆరు బృందాల నియామకం: రాజ్యసభలో మనూభాయి షా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29. వివిధవాణిజ్య సంస్థలలో వస్తువుల ఉత్పత్తి, నిర్మాణ ఖర్చు, వివిధ పరిశ్రమల అనగా సైకిళ్లు, పంగిదారం, సిమెంటు, కొన్ని ఇంజనీరింగు వస్తువులు, మెదలుగువాటి తయారీఖర్చు, ఉత్పత్తి వివరాలుసరించి, వివరణ జరపడానికి అర్థికవేత్తలు, నిపుణులు, పుంజే ఆరు పరిశీలక బృందాలను జాతీయ ఉత్పాదకమండలి త్వరలో నియమిస్తుందని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయి షా నేడు రాజ్యసభలో చెల్లడించారు.

వస్త్రాలు, సిమెంటు, విద్యుత్పరికరాల, ధరలు పెంచటానికి వీటిఉత్పత్తి దారులంతా కలసి ఒక మూలాగా ఏర్పడి పనిచేయటంలేదని శ్రీ జె. సి. ఘటక్‌కి తెలిపారు. న్యాయమైన ధరలకు వీటిని సంపత్తి చేయటానికి ప్రభుత్వం తగు చర్యలు గిరంతరం తీసుకొంటున్నదని, శెప్పారు.

గనుకు కొరత ఏర్పడితే దానిని వ్యాపారస్థులు తిమ్మాభాగానికి వినియోగించుకోవటం అనేది వేరే విషయమనీ, దానికి ఈ మంత్రాగా ఏర్పడ గరలు పెంచటానికి సంబంధంలేదనీ మంత్రి వివరించారు.

గ్రామాధికారుల శిక్షణ శిబిరం

గూడూరు బ్లాకు సమితి

గూడూరు, ఆగస్టు 20: కృష్ణాజిల్లా గూడూరు బ్లాకు సమితి గ్రామాధికారుల కొరకు ఏర్పరిచిన శిక్షణ తరగతులు రెండవరోజులు జరిగాయి. బందరు సమీపంలోని ఇరవై గ్రామముల గ్రామాధికారులకు బందరు తాలూకా ఆఫీసులోను, గూడూరు సమీపమునగల ఇరవై రెండు గ్రామముల అధికారులకు గూడూరు సమితి కార్యాలయములోనూ శిక్షణనివ్వబడింది.

ప్రణాళికలు, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక, జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు, వాటి నిర్వహణము, అధికార వికేంద్రీకరణ మున్నగు విషయములపై ఉపన్యాసములు నివ్వబడినవి. సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ చిన్నారావు, ఎం. పి. వి. వాగ్యాలు శిక్షణ తరగతులు నిర్వహించారు. గూడూరు బ్లాకు విస్తరణాధికారులు వివిధ విషయాలపై ఉపన్యసించారు.

ఆరబ్ రిపబ్లిక్ జోర్డాన్‌ల విభేదాలు

పరస్పర విమర్శలకు స్వస్తి: ఆరబ్ లీగ్ సమావేశ ఫలితం

మంటూరా, ఆగస్టు 29 పాలస్తీనా సమస్యను గురించి, పాలస్తీనా సైన్యాన్ని ఏర్పాటుచేయటాన్ని గురించి ఒక అంగీకారంవిధీ లేకుండానే ఆరబ్ లీగు విదేశాంగమంత్రుల సమావేశం నిన్న ఇక్కడ పరిసమాప్తమైంది.

ఆరబ్ రిపబ్లిక్, ఇరాక్‌లతో అభిప్రాయాలకు, జోర్డాన్ భావాలకు అపలు ఎక్కడా శాంతినే కుదరనందువల్ల, ఈ సమస్యను గురించి చర్చ జరగటానికే అవకాశం లేకుండాపోయింది.

ఇతర ఆరబ్ దేశాల సహాయంతో ఇజ్రేలీ ఆజమాయిషీలోని పాలస్తీనాను తిరిగి సాధించటానికి పాలస్తీనా ప్రజలకు స్ఫూర్తినిచ్చు వున్నదన్న అమ వెనుకటి తీవ్రవాదాలనే విదేశాంగమంత్రులు పునరుద్ఘాటించారు.

వారంరోజులపాటు జరిగిన ఈ సమావేశంవల్ల ఆరబ్ రిపబ్లిక్, జోర్డాన్‌ల మధ్య తీవ్రధోరణిలో పడుతున్న పరస్పర విమర్శలు మాత్రం సడలిపోయాయని పరిశీలకులు భావిస్తున్నారు.

తాతా కంపెనీ తాత్కాలిక బోనస్

కార్మిక సంఘాధ్యక్షుని తిరస్కారం

ఒకటిన్నర లక్షలు తాత్కాలిక బోనస్‌ను తిరస్కరించి "జోసెఫ్" యిస్తామంటూ మరల "తాతా యిచ్చు, ఉక్కు కంపెనీ" చేసిన ప్రతిపాదనను "తాతా కార్మికుల యూనియన్" అధ్యక్షుడు శ్రీ మైకేల్ జాన్ నేటి రాత్రి బహిరంగ కార్మికుల సమావేశంలో తిరస్కరించారు.

గు. 1961 లక్షలు గోవన్ క్రింద యిస్తామని మొదట కంపెనీ ప్రతిపాదించింది.

1959-60 కి కంపెనీ ఆదాయము రు. 1 కోటి అని శ్రీ జాన్ తెల్పుతు.

నిరుద్యోగ రాస్యులకు దేశం వదలి వెళ్లే హక్కులేదు

నిరుద్యోగ రాస్యులు, సగం చదువుకున్నవారు, (ఇంగ్లీషు తెలియనివారు) దేశం వదలి వెళ్లేందుకు అనుమతి పత్రాలు ఇవ్వరాదని భారతి ప్రభుత్వం గట్టిగా ఆదేశ మిచ్చిందని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు. ఇది ముఖ్యంగా బ్రిటన్, అమెరికా, తదితర పాశ్చాత్యదేశాలకు ఇమిగ్రాంటుగా వెళ్లదలచిన వారికి వర్తిస్తుందని తెల్పారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నవారు, ఇంగ్లీషు రాకపోవటం ఇంగుకు ఒక కారణమనీ వివరించారు.

ఈ నిబంధన ఆగస్టు 18 వరకు ఎగుమతి దిగుమతి లైసెన్సుల సంపాదన విషయంలో జరిగిన కొందరుఅనుచరించిన అక్రమ పద్ధతులను సరిగ్గా విచారించి ఇటువంటి నేరాలు 60 వరకు పట్టుకున్నామని వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు రాజ్యసభలో శ్రీ ఎం హెచ్ వీర్ గాయక్‌కు తెలియజేశారు. గోంగ పంతకాలు, మోసాలు, ఇయాటపడగా ప్రత్యేక బోర్డును కాశకు నివేదించామని చెప్పారు. నేరాలు ఋజువైన సందర్భాలలో నేరస్థులకు మళ్లీ కొంతకాలం వరకు లైసెన్సులివ్వకుండా ఉత్తర్వులు చేసినట్లూ కూడా పల్కడించారు.

శ్రీ పీలేదరాయ్ ప్రశ్నకు జవాబిస్తూ కొన్ని పేగ ప్రఖ్యాతులు, అనధికారుల దిగుమతిదారులు తమ లైసెన్సులు అమ్ముకొంటం, దుర్వినియోగ పరచటం ప్రభుత్వానుమతి లేకుండా జరుగుతున్నదని అని వివరించారు.

ఆర్థికరాస్యులకు దేశం వదలి వెళ్లే హక్కులేదు

నిరుద్యోగ రాస్యులు, సగం చదువుకున్నవారు, (ఇంగ్లీషు తెలియనివారు) దేశం వదలి వెళ్లేందుకు అనుమతి పత్రాలు ఇవ్వరాదని భారతి ప్రభుత్వం గట్టిగా ఆదేశ మిచ్చిందని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు. ఇది ముఖ్యంగా బ్రిటన్, అమెరికా, తదితర పాశ్చాత్యదేశాలకు ఇమిగ్రాంటుగా వెళ్లదలచిన వారికి వర్తిస్తుందని తెల్పారు. ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నవారు, ఇంగ్లీషు రాకపోవటం ఇంగుకు ఒక కారణమనీ వివరించారు.

ఈ నిబంధన ఆగస్టు 18 వరకు ఎగుమతి దిగుమతి లైసెన్సుల సంపాదన విషయంలో జరిగిన కొందరుఅనుచరించిన అక్రమ పద్ధతులను సరిగ్గా విచారించి ఇటువంటి నేరాలు 60 వరకు పట్టుకున్నామని వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు రాజ్యసభలో శ్రీ ఎం హెచ్ వీర్ గాయక్‌కు తెలియజేశారు. గోంగ పంతకాలు, మోసాలు, ఇయాటపడగా ప్రత్యేక బోర్డును కాశకు నివేదించామని చెప్పారు. నేరాలు ఋజువైన సందర్భాలలో నేరస్థులకు మళ్లీ కొంతకాలం వరకు లైసెన్సులివ్వకుండా ఉత్తర్వులు చేసినట్లూ కూడా పల్కడించారు.

శ్రీ పీలేదరాయ్ ప్రశ్నకు జవాబిస్తూ కొన్ని పేగ ప్రఖ్యాతులు, అనధికారుల దిగుమతిదారులు తమ లైసెన్సులు అమ్ముకొంటం, దుర్వినియోగ పరచటం ప్రభుత్వానుమతి లేకుండా జరుగుతున్నదని అని వివరించారు.

గంటల పంచాంగం

కార్యరినామ సం॥ భాద్రపద శు॥ నవమి 1960 సం॥ ఆగస్టు 31 బుధవారం
బుధ నవమి ప. 6-36దశమి రా. 8-29 మూల రా. 2 6 వర్జ్యం ప. 11-17 ల 12-41 దు. వర్జ్యం రా. 12-8గం॥ 2-6ప. శు॥ ఏకాదశి సెప్టెంబర్ 1 గురువారం గు॥ ఏకాదశి రా. 1-5 పూర్వా రా. 12 28 వర్జ్యం ప 11-2 ల 12-31 దు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేగాని యెవరేనియు
పుడమిపై యుత్పత్తియగు తన పుత్రునందు తన బ్రతుకుంత కను పేయుజనికి
కడాయనుకు పరమధర్మ పథమును కెల్లన్
(మహాభారతము)

కార్యరినామ సం॥ భాద్రపద శు॥ నవమి బుధవారం

సహాయం అవసరం

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు క్రమక్రమంగా తీవ్ర రూపం ధరిస్తున్నాయి. ఏ ఒకటో రెండో జిల్లాల్లో తప్ప, తక్కిన అన్ని జిల్లాల్లోను పరిస్థితులు విషాదకరంగానే పరిణమిస్తున్నాయి. మనుష్యులకు ఆహారమే గాక పశువులకు గ్రాసం కూడా కరువై పోతున్నది. ఇప్పుడు ఇన్నిజిల్లాల్లో ఇట్లా కాటకపరిస్థితులు ఏర్పడినందువల్ల, కొంత మెరుగుగా వున్న జిల్లాల్లో కూడా ధరలు పెరిగి, కొనుగోలుశక్తి తగ్గి కరువు ఏర్పడే అవకాశం వున్నది. అదీగాక పరిపంటప్రాంతాలలో భాద్రపదంనుంచి పుష్యందాకా (అంటే తిరిగి పంటలు వచ్చే వరకు) రైతుస్థితి కటకటగానే వుంటుంది. పైగా ఇప్పుడు ఈ క్షామ పరిస్థితి వస్తాభావంవల్ల ఏర్పడినందుచేత, నాట్లు వేయడానికి, అంతకుముందు జరగవలసి వున్న పనులకు పెట్టిన పెట్టుబడులన్నీ నిష్ఫలమై రైతును ఇంకా నష్టంలోపడవేసే పరిస్థితి కూడా ఏర్పడింది.

ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం చేయగల సహాయం ఉపశమనప్రాయంగా వుంటుందే గాని, మరోవిధంగా వుండదు. అందువల్లనే రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజధానిలో జరిగిన వ్యవసాయదారుల గోష్ఠిలో ఈ ప్రస్తక్తి తెచ్చి కేంద్రసహాయం కోసం విజ్ఞప్తి చేశారు. ఆ సహాయం అల్పంగా వుంటే సరిపోదని, కొంచెం ఉదాత్తంగానే సహాయకార్యక్రమం జరగవలసి వుంటుందని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో క్షామపరిస్థితుల సంగతిని విన్న తర్వాత కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ కూడా ఈ రాష్ట్రానికి తగు సహాయంచేసే విషయమై ఆలోచించగలమని హామీ ఇచ్చివున్నారు.

కాని ఈ వ్యవహారం హామీలతో తేలిపోయేదిగా లేదు. క్షామప్రమాదాన్ని త్వరలో తగుచర్యలద్వారా నివారించని పక్షంలో, పరిస్థితులు విషమించి చివరకు ఏమి చేసినా ప్రయోజనంవుండనిస్థితి ఏర్పడినా ఏర్పడవచ్చు. పైగా ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్రం ప్రత్యేకం బాధ్యత వహించి పని చేయవలసిన అవసరం కూడా వున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన ఆహారవిధానం అనేది లేకుండా చేసి ఇతర రాష్ట్రాలకు ఈ రాష్ట్రంనుంచి బియ్యాన్ని (రాష్ట్ర) అవసరాలను గమనించకుండా, రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనలను చెవిని పెట్టకుండా) తరలించి, ఇప్పుడు విషమస్థితి ఏర్పడగా ఏమీ చేయకుండా పూరుకునే అవకాశం కేంద్రానికి లేదు. ఒరిస్సా మొదలైన ఇతర రాష్ట్రాలలో మరోవిధంగా కష్టాలు ఏర్పడ్డాయి గనుక, ఆంధ్రప్రదేశ్ విషయంలో తాము చేయగల్గినదంతా చేయలేక పోతునా మంటే సమంజసమని పించుకోదు. చేయగల సహాయం ఒక్క డబ్బుతో సరిపోయేది కూడా కాదు. రాష్ట్రంలో కరువు ప్రాంతాలకు బియ్యాన్ని, ఇతర ఆహారధాన్యాలను వెంటనే సరఫరా చేయవలసివుంటుంది. చిల్లర ముత్తాలుగా ఈ ఆహారాన్ని అందజేస్తూ వుంటే చాలదు. జిల్లాకు 40-50 చొప్పున కరువు రుకాణాలు పెట్టినందువల్ల, గండకేంద్రాలు నెలకొల్పినందువల్ల సమస్య తీరిపోదు. ఈ విషయం లో ఇంతకన్నా గట్టి చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవలసి వుంటుంది.

దేశంలో క్షామప్రమాదం సంభవించినప్పుడు ఏమి చేయాలనే విషయంలో మన ఆలోచనలు మొదటి క్షామ విచారణ సంఘం నివేదికలోని అంశాలను దాటిపోవడంలేదు. అప్పటికి ఇప్పటికి పరిస్థితులు ఎంతో మారినా, దేశంఅభివృద్ధిచెందినా, నూతన సాంకేతిక విజ్ఞానం పెంపొందినా, మన ఆలోచనలు కేవలం వెనుక చూపుతోనే పని చేస్తున్నాయి. అదీగాక మనం అభివృద్ధి సాధిస్తున్నా దేశంలో ఏదో ఒకమూల ఎప్పుడూ కరువు ఏర్పడుతూనే వున్నది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వేరే విచారణ సంఘాన్ని వేసి, ఈ క్షామ వ్యవహారాన్ని గురించి అతి సమగ్రంగా ఒక నూతన దృక్పథంతో పరిశీలించవలసివుంటుంది. ఎందుచేతనంటే మామూలుగా క్షామాలు రెండు విధాలుగా ఏర్పడవచ్చు. (1) సహజంగా పంటలు లేక వచ్చేవి. (2) మనుష్యులే సృష్టించేవి. పంటలు దెబ్బతిన్నవనే విషయం కనిపెట్టి దాన్ని ఆధారంగా చేసుకుని మనుష్యులు అధికలాభాలకోసం సృష్టిస్తూ వుండే ఈ చివరి రకం క్షామం పరమ ఘోరమైంది. అందువల్లనే వాటినిపరిశీలించేందుకు, వాటి నివారణకు కొత్తమార్గాలను సూచించేందుకు ఒక విచారణ సంఘం అవసరమౌతున్నది.

చిన్నబ్యాంకుల విలీనానికి రిజర్వుబ్యాంకుకు అధికారం

చట్టాన్ని సవరించాలని ఆలోచన: పాలెబ్యాంక్ పై చర్చలో మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29: "పాలెబ్యాంకుకు ఏర్పడిన అనాంతర స్థితివంటి పరిస్థితులు ఇకమీద తలుగకుండా అవసరమైనచోట్ల చిన్న బ్యాంకులను విలీనంచేయడానికి రిజర్వుబ్యాంకుకు అధికార మిచ్చేటట్టు చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం యోచిస్తున్నది" అని నేడు రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయి ప్రకటించారు.

రాజ్యసభలో పాలెబ్యాంకు గురించిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఇంకా ఇలా అన్నారు:

'ఏ బ్యాంకైనా తన అప్పులు తాను చెల్లించుకునే పరిస్థితిలో లేనప్పటికీ, వాకీలను వాయిదా వేయించే అధికారాన్ని రిజర్వుబ్యాంకు పరంచేయాలనే సూచన ఒకటుంది. చిన్న చిన్న బ్యాంకులను, వాటి వాటాదారుల అనుమతిలేకుండానే విలీనం చేయాలని మరో సూచనకూడా ఉంది.'

పాలెబ్యాంకు మూతపడినతరువాతి ఏర్పడిన పరిస్థితి గురించి నేడు రాజ్యసభలో రెండుగంటలసేపు చర్చజరిగింది.

శ్రీ వి. కె. పి. సిన్హా (కాంగ్రెసు-బీహారు) మరో ఇద్దరితో సహా ఈ ప్రతిపాదనకు నోటీసు ఇచ్చారు. బ్యాంకింగు వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు డిపాజిట్ ఇన్సూరెన్సులను చట్టబద్ధంచేయాలని చర్చ ప్రారంభిస్తూ శ్రీ సిన్హా అన్నారు.

దేశంలోని బ్యాంకింగు వ్యవస్థలో ఎక్కడో లోపం ఉన్నదని, దీనికి తార్కాణం పాలెబ్, లక్ష్మీ బ్యాంకులేనని శ్రీ సిన్హా ఉద్ఘాటించారు.

పాలెబ్యాంకు ఆస్తులు—అప్పులు గురించి త్వరలోనే అరా తీయాలని, ఆర్థికమంత్రి ప్రకటించినట్లుగా కాక, చిన్న డిపాజిటర్లకు తిరిగి చెల్లించే మొత్తాన్ని రూ. 250 నుండి రు. 1,000 వరకు పెంచాలని ఆయన కోరారు.

పణిక్కర్ విమర్శ

సర్దార్ కె. ఎం. పణిక్కర్ చర్చలో పాల్గొంటూ ఇలా అన్నారు: "1951 లో పాలెబ్యాంకుకు రూ. 4½ కోట్లు డిపాజిట్ల ధనం ఉండి. ఇది 1960 లో రూ. 8½ కోట్లకి పెరిగింది. ఈ పెరుగుదలకు ప్రజలలో రిజర్వుబ్యాంకుపై నున్న నమ్మకమే కారణం. 1954 నుండి పాలెబ్యాంకు డైరెక్టర్ల సమావేశంలో పాల్గొనేందుకు ఒక పరిశీలకుని రిజర్వుబ్యాంకు నియోగించింది. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు రిజర్వుబ్యాంకు "ఇంతవరకు ఎందుకు ఊరుకొని, ఇప్పుడే ఈ చర్యను తీసుకొంది? దీనికి కారణం రిజర్వుబ్యాంకుకు అధికారాలు లేవని ఆర్థిక మంత్రి చెప్తున్నారు. కానీ, ఇది నిజంకాదు. రిజర్వుబ్యాంకు ఒక పరిశీలన ఆయవ్యయాల (బాలెన్స్‌షీటు) పట్టికను తయారు చేయలేకపోయిందా? రెండు నెలల క్రితం కాక, అంతకు ముందుగానే ఒక జనరల్ మేనేజర్‌ను నియమించలేక పోయిందా?"

పాలెబ్యాంకులో ధనాన్ని దాచుకున్న డిపాజిటర్లు నిస్సహాయ స్థితినిచూసి దేశం యావత్తు కన్నీరు కార్చుతోందని శ్రీ పణిక్కర్ అన్నారు.

డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ (స్వతంత్ర—ఉత్తర ప్రదేశ్) ఇలా అన్నారు:

"1956 లో బ్యాంకింగు కంపెనీల చట్టానికి జరిగిన సవరణ వల్లనే కాక అసలు 1949 చట్టంలోనే రిజర్వుబ్యాంకుకు తగిన అధికారాలియడమైంది. 1960 లో కన్నా 1954 లో పాలెబ్యాంకు వ్యాపారం చాలా హీనస్థితిలోఉంది. అయినా కొత్త డిపాజిట్లను తీసుకొంటూన్న బ్యాంకుకు రిజర్వుబ్యాంకు అడ్డుచెప్పలేదు. నిజానికి సెక్షను 85 క్రింద రిజర్వుబ్యాంకు ఈ పని చేయవచ్చు. (అభ్యంతరం తెలియజేయటం) 1960 లో పాలెబ్యాంకు పరిస్థితి 1954 లో కన్నా చెడుగా లేనప్పటికీ దాని వ్యవహారాలు సరిచూసుకు నేందుకు రిజర్వుబ్యాంకు ఒప్పుకోలేదు.

రిజర్వు బ్యాంక్ పై కుంజ్రూ విసుర్లు

కె. కె. కుంజ్రూ (కొత్త డిపాజిట్ల నిరోధం) క్రింద తగినచర్య తీసుకోక, కొత్త డిపాజిట్లను తీసుకొని వ్యాపారాన్ని వృద్ధి చేయమని తన బ్రాంచి బ్యాంకులకు ఆదేశించిన పాలెబ్యాంకు జనరల్ మేనేజర్ చర్యను రిజర్వుబ్యాంకు ఎలా సహించింది?

పరిస్థితి సరిగా అరం చేసుకోవాలి-మొరార్జీ

చర్చకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఏదో ఒక ప్రమాదం జరిగినంతే మాత్రాన ప్రజలు కలవరపడక, పరిస్థితిని ఆకళింపు చేసుకోవాలని, రిజర్వుబ్యాంకు చర్యను అర్థం చేసుకోవాలని అన్నారు.

లోక్ సభలోతన ప్రకటనను పూర్తిగా చదివితే కొన్ని సందేహాలు తీరి ఉంటేని అన్నారు.

ఇటీవలి కొన్ని సంవత్సరాలలో రిజర్వుబ్యాంకు ఏ మేమి చర్యలు తీసుకున్నది శ్రీ దేశాయ్ ఇలా వివరించారు:

"1956 లో ఒక పరిశీలకుని నియమించినట్లనిపించని పాలెబ్యాంకును రిజర్వుబ్యాంకు ఆదేశించినా, ఈ నియమకం 2సంవత్సరాల తర్వాతకానిసాధ్యపడలేదు. ఆ పరిశీలకుడు కొన్ని లోపాలను చూపించాడు. తప్పులు లెక్కలు ఎక్కడెక్కడున్నాయో రిజర్వుబ్యాంకు సూచించింది. కానీ పాలెబ్యాంకు దీనికి ఒప్పుకోలేదు. చివరి వరకు తిగాదా కొనసాగుతూనే ఉంది. ...

1959 డిసెంబర్లో రిజర్వు బ్యాంకు ఒత్తిడివల్లనే చెల్లించలేదు. కానీ ఈ సంగతి 1960 లో ప్రకటించగానే, ప్రజలుజరిగినదంతా తెలుసుకో గలిగారు. అందుచేత రిజర్వుబ్యాంకు త్వరపడి చర్య తీసుకుండటం భావ్యంకాదు.

1957 లో రిజర్వు బ్యాంకు కొన్ని లోపాలలో పాలెబ్యాంకు ప్రతినిధులు కూర్చొని, చర్చించిన తరువాతనే పాలెబ్యాంకు-రిజర్వుబ్యాంకు చూపించినలెక్కలు అంగీకరించింది.

ప్రజలు ధనానికై ఎగబడకపోతే రిజర్వుబ్యాంకు తీవ్ర చర్య (పాలెబ్యాంకు మూసివేత) తీసుకునుండేది కాదు. పాలెబ్యాంకు అప్పు రూ. 1½ కోట్లు....

ఈ విషయంలో స్టేట్‌బ్యాంకు అధికారి నొకరిని లిక్విడేటర్‌గా నియమించి, ఈ పని యాన్ని త్వరితగతి పైకి తీసుకుపోవటానికి యోచిస్తున్నాము.

ఎంతధనాన్ని తిరిగి రాబట్టగలుగుతుంది, ఎంత తిరిగి చెల్లించవచ్చు అనే విషయాలు త్వరలోనే నిర్ధారణ అవుతాయి.

పాలెబ్యాంకు విషయం గురించి అందరికీ విచారం కల్గినమాట నిజమే అయినా, ఇది తప్పనిసరి. ప్రస్తుతంలో డిపాజిటర్లకు సానుభూతి తెలియజేయడం తప్ప, వేరే సహాయం చేయలేము. బ్యాంకులో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారికి ఏ హామీలు ఇవ్వలేము..."

జోర్డాన్ ప్రధాని

అధికారులు హత్య

(1 వ పేజీ తరువాయి)

తులు సంధించాయి. లండన్ కాలమాన ప్రకారం 9-30 గంటలకు అత్యధికరక్షణలో ఉన్న, తెల్లరాయి విదేశాంగభవనం ప్రేల్చబడింది.

అదే భవనంలో ఉన్న ప్రచార కార్యాలయంలో 30 నిముషాల తరువాతి మరొక ప్రేలుడు సంభవించింది.

ప్రేలుడు సంభవించిన తరువాత అవసర మంత్రివర్గ సమావేశానికి జనరల్ హాజ్జా మజాలీ (సాయుధ దళాల ప్రధాన సేనాధిపతి) కూడా వచ్చారు. ప్రేలుడు విషయం విచారించేందుకు ఒక సంఘాన్ని నియమించారని తెలుస్తున్నది.

కొత్త ప్రధానమంత్రి టాల్ పాశానీ చనిపోయిన ప్రధాని శ్రీ విజాలీ మంత్రివర్గ సభ్యులందరినీ తన మంత్రివర్గంలోకి తీసుకుంటాడని నమ్మకంగా తెలుస్తున్నది.

దురంతానికి కారణాలు

ప్రధానమంత్రి మజాలీ విధానం అనేక పాలబడే సైనిక దళాలలో నమ్మకమైన వర్గాలను పృష్టించే విధానంతో ప్రధాన మంత్రి, అతని బాయాదీ, సర్వ సేనాధిపతి అయిన హాజ్జాలు చేసిన చర్యలే ఈ ప్రేలుడుకు కారణభూతాలు అయినాయని కొందరు అంటున్నారు. వీరిరువురూ సైన్యాధికారులో అసంతృప్తిని త్రోసివేయడానికి కొత్తవారికి ఉన్నతి పదవులు ఇచ్చారని తెలుస్తున్నది.

అరబ్-పాలస్తీనా రాజ్యాన్ని నిర్మించటం ఎడల వ్యతిరేకతి ప్రదర్శిస్తున్న జోర్డాన్ పైఖరిని నిరసిస్తున్నా పాలస్తీనా కొందిపోకులే ఈ ప్రమాదానికి కారకులని మరికొందరు భావిస్తున్నారు.

శ్రీ మజాలీ ప్రధాన మంత్రి అయిన తరువాతి అయనమీద జరిగిన హత్యా ప్రయత్నాలలో ఇది రెండవది. మొదటి ప్రయత్నం విఫలం కాగా, ఆ సందర్భంలో ఆరెస యిన 12 మంది సీనియర్ అధికారులు అనుకూలురైన ఏజెంట్లుగా విచారించారు.

ఒక్వాంగాపద్ద భీషణ యుద్ధం

లుముంబా సేనలపై బలూబా తెగల ఎదురు దండయాత్ర

సవరానికి కటాంగా సమాయత్తం: ఉత్తరసరిహద్దు పూర్తిగా మూసివేత

ఎలిజబెత్ విల్లీ, ఆగస్టు 30: 'గనుల రాష్ట్రాల' ముఖ్య పట్టణమైన బక్వాంగాపద్ద భీషణ పోరాటం జరుగుతున్నదని ఆ రాష్ట్ర ప్రధాని శ్రీ జోసెఫ్ గాలులా నిన్న ప్రకటించారు. కసైలోని ఈ ప్రాంతాన్ని 'గనులరాష్ట్రంగా' ఆయన వ్యవహరిస్తున్నారు. బక్వాంగా పట్నాన్ని కాంగో కేంద్ర ప్రభుత్వ సైన్యాలు ఇటీవలనే పట్టుకొని ఉన్నాయి.

బలుబా తెగలవారు బల్లాలు, ఈటెలు ధరించి కసాయ్‌లోని కేంద్ర ప్రభుత్వ సైన్యాలపై ఎదురుదాడి ప్రారంభించినట్లుగూడా శ్రీ గాలులా పేర్కొనడమైంది. బ్రస్సెల్స్‌నుంచి నిన్న నే ఆయన ఇక్కడికి చేరుకున్నారు.

లుముంబా సైన్యాల ప్రమాదంనుంచి రక్షించటంకోసం కటాంగా తన ఉత్తర సరిహద్దును దాదాపు మూసివేసింది.

బందిలకొలదీ ఉన్న ఈ సైన్యాలకు కసాయ్‌లోని శ్వేత అధికారులు నాయకత్వం వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

సరిహద్దు పొడుగునా కీలకస్థానాలలో పాంచిఉన్న కటాంగా సైన్యాలకు భారీ మరణాయుధాలు, తదితర భారీ ఆయుధాలు ఉన్నాయి. అయితే ఉభయ పక్షాలు సరిహద్దుమీద ఇంతవరకు పోరాటానికి తలపడలేదని అధికారవర్గాలవారు తెలియజేశారు.

కటాంగా సరిహద్దు ప్రాంతంలో కసాయ్‌లో నిలుపుటా పద్ద లుముంబా సైన్యాలను, తిరుగుబాటుదారులకు నిన్న పోరాటం చెలరేగినట్లుఎలిజబెత్ విల్లీలో పుకార్లు బలంగా వినవస్తున్నాయి.

తిరుగుబాటుదారులు, స్వల్పంగా ఉన్న లుముంబా సైన్యంమీద విరుచుకుపడ్డట్టు తెలుస్తున్నది.

10 మంది కాంగోలీ సైనికులు గాయాలు

లుముంబా కాంగో సైన్యాలకు కసాయ్‌మైనింగ్ రాష్ట్రప్రధానిఅల్బర్ట్ కలోంజీ దళాలకుమధ్య నెలరేగిన పోరాటంలో పదిమంది కాంగోలీ సైనికులు తీవ్రంగా గాయపడ్డారని ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలిసింది.

లుముంబా సైన్యాలు చిన్న చిన్న దళాలుగా, దక్షిణకసాయ్ మీదుగా సాగిపోతూయి.

కాంగోనుంచి విడిపోయిన కటాంగాకు లుముంబాకు, చాలామంది అనుకూలురైన కాంగోలీలున్న కాంగోలాపట్నానికి పొరుగునే ఉత్తరంగా ఈప్రాంతం వ్యాపించి ఉంది.

శ్రీ లుముంబాకు అక్కడ ఏమాత్రం జయం కలిగినప్పటికీ, సైనిక జనాభా ఆయనకు మద్దతుగా ఆయుధాలు తీసుకొని తిసారని తెలుపుతున్నట్లు బెల్జియన్ అధికారులు పేర్కొన్నారు.

కటాంగాపై ముట్టడికి 8 వేల సైన్యం సమీకరణ

స్టాన్లీ విల్లీ, ఆగస్టు 29: బెల్జియన్ ధర్మకర్తృత్వ ప్రాంతమైన ఉరుండి నుంచి ఎనిమిదివేల సైన్యాన్ని పంపాక రిందగోయతున్నట్లు ఇక్కడ ఒక రాజకీయ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లుముంబా వెల్లడించారు.

ఇటీవలివరకు బెల్జియన్ కొలువులో ఉన్న ఈ 8 వేలసైనికులు అక్కడ తమ ఉద్యోగాలు చాలించుకొని ఇప్పుడు తూర్పు రాష్ట్రంలో ఉన్నారని ఆయన తెలిపారు.

శ్రీ లుముంబా, గత శనివారంనాడు స్టాన్లీ విల్లీకి రావటంతోనే విమానాశ్రయంవద్ద కిచిఉన్న జనాన్ని ఉద్దేశించి 'కటాంగా పై పోవటానికి మీరు సిద్ధమేనా?' అని ప్రశ్నించారు.

దీనికి అజనం అంగీకార సూచకంగా చేతులు విసురుతూ 'ఉహురూ' (స్వాతంత్ర్యం) అని కేకలు వేశారు.

'కాంగో చిక్కులను సమితి పరిష్కరిస్తుంది' - బంచ్

లియోపాల్డ్ విల్లీ, ఆగస్టు 29: కాంగోలీలలో లోతుగా పాతుకొని పోయిన మానసికమైన అనుమానాల మూలంగా కాంగోలో ఈ చిక్కులు బయలు దేరాయనీ, వాటిని పరిష్కరించటానికి సమితి పూనికతో కృషి చేస్తూనే ఉంటుందని సమితి సహాయ కార్యదర్శి డా. రాల్ఫ్ బంచ్ నేడిక్కడ వ్యక్తం చేశారు.

డా. బంచ్ కేపు స్యూయార్కుకు వెళ్ళిపోతున్నారు. వీరిస్థానే భారత రాజనీతిజ్ఞుడు శ్రీ రాజేశ్వర్ దయాళ్ వస్తున్నారు.

స్టాన్లీ విల్లీ వద్దగల సమితి తాలూకు యూనాటోపియన్ వద్దపై గత శనివారంనాడు జరిగినదాడులను ఆయన మళ్లీ ఖండించారు.

ఈ చర్య 'అత్యంత విచారకరమైనదిగాను, దారుణమైనదిగాను ఆయన అభివర్ణించారు.

అనుమానంవల్ల పుకార్లు బయలుదేరుతాయనీ అని భయానికి దారితీస్తాయనీ, ఈ భయోత్పాతం అలజడికి కారణం అవుతుందనీ డా బంచ్ విశదంచేశారు.

కాంగోకు అమెరికా నిరసన?

లియోపాల్డ్ విల్లీ, ఆగస్టు 29: స్టాన్లీ విల్లీ వద్ద ఒక అమెరికన్ గ్లోబ్ మాస్టర్ విమానంపై గత శనివారంనాడు జరిగిన దాడిని సరించి కాంగో రిపబ్లిక్‌కు గట్టి అభిశేషణ తెలుపటానికి అమెరికా యోచిస్తున్నట్లు అమెరికా అధికారులు నేడిక్కడ వెల్లడించారు.

కాంగోకు భారత నిపుణులు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: కాంగోలో పని చేయటంకోసం భారతదేశంనుంచి హెచ్చుమంది నిపుణులను తదితర సిబ్బందిని పంపించవలసినదిగా సమితి కార్యదర్శి కోరుతున్నారనీ, ఆయన కోరికను మన్నించటం కష్టమనీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది.

అక్కడి ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన కొద్ది దేశాలలో భారతదేశం ఒకటి కావటంవల్ల ఈ కోరికకి లొకడి పెట్టినట్లు ఆయన తెలిపారు.

= తెలుగు =

గ్రంథాలయాల సమస్యలు: ఉద్యోగుల వేతనాలు

ఆర్యా, జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీల యాజమాన్యమున పబ్లిక్ గ్రంథాలయ బుక్ డిపో స్టేషన్లు నిర్వహించే ఏర్పాటు, వాటిలో పనిచేసేవారికి ఇవ్వబడినట్టి గౌరవ భృతియు నిర్ణయించి 1956 లో పబ్లిక్ లైబ్రరీ డైరెక్టరు ఆదేశాలు ఇచ్చి వున్నారు. ఆ విధానమంగా నే ఇప్పటివరకు అన్ని జిల్లాలలో బుక్ డిపో స్టేషనులు నిర్వహింపబడుచున్నవి. కాని టూగ్గు గోదావరిజిల్లా లైబ్రరీ అథారిటీ అకారణముగా 1-6-60 నేటి నుండి ఈ జిల్లాలోగల బుక్ డిపో స్టేషన్లలో పనిచేసే వారందరికి డైరెక్టరీ కాంట్రాక్టు పద్ధతి గౌరవభృతియు రద్దుచేసినా ఉత్తర్వులు జారీచేసి పల్లెలలో లైబ్రరీ సౌకర్యములు రద్దుచేసి వాటి నుపయోగించుకో సేవారికి తీరని లోపము, ఇబ్బంది కలుగజేయుచున్నారు.

చట్టం ప్రకారం లోకల్ లైబ్రరీ అథారిటీ విధిన బుక్ డిపో స్టేషనును "ముందు గమన్నా మెంటు కాంక్ష నుపొంది నిలుపుగాని మార్పుగాని చేయవచ్చు" కాని ప్రస్తుతము తూర్పు గోదావరిజిల్లాలో గవర్నమెంటు కాంక్ష నుతో గాని డైరెక్టరుతోగాని నిమిత్తం లేకుండా చట్టప్రకారం పాటించబడి పనిచేయుచున్న బుక్ డిపోలు చట్ట విరుద్ధముగా రద్దుచేయుట ఎంతవరకు న్యాయమో ప్రభుత్వమువారు నిర్ణయించి తగిన ఉత్తర్వులిచ్చి పబ్లిక్ ప్రజలింతవరకు పొందుచున్న లైబ్రరీ సౌకర్యములు తిరిగి కలుగజేయవలసిందిగా కోరుచున్నాను.

కొటూరి హనుమంతరావు, కొడవాడ.

* * *

గ్రంథాలయ సిబ్బంది వేతనాలు

ఆర్యా, గత పదిఏండ్లుగా వివిధజిల్లాలలో లోకల్ లైబ్రరీ అథారిటీ సంస్థలు పాటించబడి, పనిచేయుచున్నవి. యీ సంస్థలలో పనిచేయుచున్న వివిధ గ్రేడుల గ్రంథాలయాధికారులకు, అటెండర్లకు, బంట్రోతులకు, వాటుబాచర్లకు మొట్ట మొదటవారిని నియమించినపుడు ఏ స్వల్పజీతముతో ప్రారంభించిరో, ఆ జీతముతోనే వారు ఎ వ్విధమగు ఇంక్రిమెంటు (పాతికైము స్కేలులోనైనా లేక) యీ ధరవరలు నిపరీతముగా పెరిగినదినములలో గడుపుకొనవలసి వచ్చుచున్నది. వీరిని చూచేడి నాథుడు లేడు. "వీరికే యిన్ని ఏండ్లబడి ఇంక్రిమెంటు లేవు!" "సర్వీసు నిబంధనలు గూర్చించబడలేదే!" "తుదకు ఏ జీతాలనంఘంలోనైనా మనము వీరిని ఉదహరించలేదే!" "ఎట్లురీతికి మిగిత ఉద్యోగస్థులకు వలెనే మానవులనే" అను లిలంపైనైనా లేకపాటుల గ్రంథాలయనిబ్బంది చేసుకొన్న పరమ దుర స్పష్టమని, ఎంతకీ ఉద్యమములో చేరితిని ఆ ఉద్యోగస్థులు నిరాశతో వున్నారు. సాహిత్య, సంస్కృతి అభిరుచులుగలవైనా ఏ ప్రభుత్వము ఇట్టి దీనపరిస్థితిని చూచుటకు ఒప్పుకొనునా?

మైలవరం, ఎం. ఆర్. ఎల్. నరసింహం.

* * *

పంచాయతీ గ్రంథాలయం

ఆర్యా, వెంకటగిరి పంచాయతీవారు 1948 లో గాంధీజీ పార్కును, పంచాయతీ (గ్రంథాలయాన్ని స్థాపించారు. గ్రంథాలయంనుండి పుస్తకాలను ఇంటికి తీసుకుపోవడానికి ప్రతి సభ్యునినుండి రూ 60 ఇచ్చుచున్నారు. ఈ కరువు నెలకు 12 నయా పైసలు చందాగా తీసుకొనుచున్నారు.

పంచాయతీవారు ఇండ్ల పన్నుతో పాటు గ్రంథాలయ పన్నును కూడా వసూలు చేస్తున్నారు. ఈ పద్ధతివలన పంచాయతీవారికి సాలినా 60 రూపాయలుకూడా రాదు. క్రొత్త పుస్తకములు గ్రంథాలయములో లేవు. అందువల్ల సభ్యుల సంఖ్య నానాటికి తగ్గిపోతున్నది. కాన పంచాయతీవారు గ్రంథాలయ సభ్యులనుండి చందా వసూలు చేయరాదని కోరుతున్నాను.

గ్రంథాలయ అభివృద్ధి సంఘం, వెంకటగిరి.

* * *

పుస్తకాల కొనుగోలు

ఆర్యా, ప్రతిజిల్లాలోనూ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీవారు కొన్ని గ్రంథాలయములను నిర్వహిస్తూ వుంటారు ఈ గ్రంథాలయాలకు కావలసిన పుస్తకాలు ప్రతి సంవత్సరం కొంటూంటారు. ఈ కొనటంలో చాలా పక్షపాతములు వున్నాయి.

ఇంతకుపూర్వం పెండర్లు పిలిచి పెండరుద్వారా పుస్తకాలు కొనేవారు. ఇలాంటి పెండరు పద్ధతిద్వారా అనేక అవకతవకలు జరుగుతున్నాయి. పెండరుదార్లు పోటీపడి ఎక్కువ కమీషను యిస్తామని చెప్పటం, ఆ కమీషనుకు అనుగుణంగా పుస్తకాలు సప్లయిచేయటం జరుగుతోంది. లైబ్రరీ అధికారులు కొనాలని కోరిన పుస్తకాలు వున్నప్పటికీ, లేవని చెప్పటం జరుగుతోంది.

ఈ పద్ధతి పరిష్కరించి పని కొనదీయులు శ్రీ అయ్యగారి రామారావు, గౌరవనీయులు విద్యామంత్రి తమ అమూల్య అభిప్రాయములను యిచ్చితిరి.

ఈ కొనటం అన్నంటివల్ల దాదాపు అన్ని జిల్లా లైబ్రరీ అథారిటీలవారు తమ ప్రచురణ పుస్తకాలు ఆ ప్రచురణకర్తలవద్ద నే కొనాలనే అభిప్రాయం నిచ్చారు. 1960 మార్చిలో పార్టీ పత్రికలో జాతీయ జిల్లా వారు తప్పు మీగతా జిల్లాఅధికారులు-పుస్తకాలు కొన్నవారు మాత్రమే—యే ప్రచురణకర్త పుస్తకాలు ఆ ప్రచురణకర్తలే అర్థరాయిచ్చి తెప్పించుకొన్నారు.

ఇలాంటిదాలో పుస్తకాలు కొనేందుకు సెలెక్షన్ కమిటీలు (గ్రంథాలయాధికారులు మరియు సెక్రటరీగారు) ప్రాణి అనుమతి పొందారు. అనేకమంది ప్రచురణకర్తలను కలిసేవన్లు అడిగి తీసుకొన్నారు. లిస్టులు కూడా తయారుచేశారు. కాని అదే సెక్షన్ రూలింగ్ అధికారులు లేకపోతే పద్ధతిద్వారా పుస్తకాలు కొనాలని నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది. లైబ్రరీ కమిటీ చేసిన తీర్మానాన్ని అధ్యక్షులు యిలా ఎందుకు మార్చవలసివచ్చిందో నాకు తోచడంలేదు. కొన డైరెక్టర్, విద్యామంత్రి యీ విషయం మీద తగు శ్రద్ధ వహించి దీనే ప్రచురణకర్త పుస్తకాలు ప్రచురణకర్తవద్దనే కొనేయేర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

—కె. సుబ్బారావు, (కార్యదర్శి, విజయవాడ ప్రచురణకర్తలు, పుస్తక విక్రేతలసంఘం.)

* * *

సర్వీసు నిబంధనలు

ఆర్యా, ఆంధ్ర ప్రదేశ్‌లో పట్టణ ప్రకారం జిల్లావారీగా లోకల్ లైబ్రరీ అథారిటీలు ఏర్పడి పబ్లిక్ లైబ్రరీలు స్థాపించి 7, 8 సంవత్సరములు అయినప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వము వారు అందులో పనిచేయు ఉద్యోగుల సర్వీసు నిబంధనలు ఏర్పరచలేదు. కనీసం వారికి ఒక్క ఇంక్రిమెంటుగాని ఈ 7, 8 సంవత్సరాల సర్వీసులో ఇవ్వలేదు. క్రొత్త జీతములు అనటం లేనేలేవు. భార్యా పిల్లల సంసారంలో వారికిచ్చే కొద్ది జీతముతో వారు పడే అవస్థలు, అగచాట్లు వ్రాయ నలవికావు. గవర్నమెంటు వారికి పడేపడే వారి బాధలు విన్నవించుకొన్నప్పటికి మీరాలించిన నాథుడే

'అస్సాంలో రాష్ట్రపతి పాలన క్షేమంకాదు'

పార్లమెంటరీ ప్రతినిధివర్గం నివేదిక: విచారణసంఘంకూడా అక్కరలేదనిసిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: అస్సాంను రాష్ట్రపతి పరిపాలనక్రింద ఉంచేందుకు రాజ్యాంగంలోని 352, 356 నిబంధనలను ఉపయోగించటం అటు రాష్ట్రానికి ఇటు భారత దేశానికి మంచిదికాదని పార్లమెంటు ప్రతినిధివర్గం నేడు తెలియజేసింది.

అల్లర్ల కారణాలు, పరిపాలన సరిగా జరుగకపోవడాన్ని విచారించేందుకై ఒక ఉన్నతాధికార విచారణ సంఘాన్ని నియమించాలన్న సలహానుకూడా ప్రతినిధివర్గం తిరస్కరించింది.

"ఇప్పుడు అస్సాం ప్రభుత్వం చర్యతీసుకుంటున్నది. శాంతిభద్రతలు క్రమంగా మెరుగవుతున్నవి. ఇంతకు ముందు ఎలాఉన్నప్పటికీ, తెలియకుండా ఎమైనా సంభవిస్తే తప్ప, భారీ ఎత్తున మరల అల్లర్లు జరిగే అవాయమేమీ లేదు" అని నేడు పార్లమెంటు ఉభయ సభలకు అందజేసిన నివేదికలో ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

సమగ్ర విచారణ జరిపేందుకు చాలా కాలము పడుతుంది. బాధితులకు పునరావాసం కల్పించి పరస్పర సంబంధాలు వృద్ధిపరచేందుకు మరూ విచారణవల్ల ఆరోప ప్రత్యారోపణలు చేయబడతవి. పరిపాలన నిలిచిపోతుంది. పునరావాస కల్పన కష్టమవుతుంది. ఇంగువల్ల పరిస్థితులు అసరిష్కృతంగా విచారణా కాలంలో ఉంటవి. గనుక విచారణ మంచిది కాదని పార్లమెంటు ప్రతినిధి వర్గం నివేదికలో తెల్పింది. ఇంకా యిలా పేర్కొన్నది. "కాగాంగ్, గౌహాతిలలో జరిగిన సంఘటనలపై అస్సాం ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరుగుతున్నది.

రాష్ట్రమంతటా పర్యటించిఅల్లర్లకు బాధ్యులైన అధికారులను, మనుషులను నిర్లక్ష్యం చేయకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అస్సాం ప్రభుత్వం నియమించింది. రామసాగర్ గ్రామంలోను చుట్టుపట్లను బెంగాలీలపై జరిగిన దాడి ముందుగా పన్నినదని నమ్ముటకు కారణములున్నవి. (ఆ దాడిలో తుపాకులు ఉపయోగించారు. 8 మంది మరణించారు. పలువురు గాయపడ్డారు. కొంత మంది ఆడవాళ్లు చెరచబడ్డారు. హైకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరిపించుటకు ఇది తిగిన కేసు అని మేము భావిస్తున్నాము."

నెల్లూరులోని సర్వోదయ హాలులో ఈమధ్య కవులకు, అవధూతలకు సన్మానం జరిగింది. కవి శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రిని, సత్యానంద మహర్షిని (చేతిలోచర్ల), అవధూత ఆనందనాథస్వామిని (నెల్లూరు) చూడవచ్చు. శ్రీ పైడా సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

గుజరాత్‌కు ధాన్యం ఎగుమతి

అహమ్మదాబాదు, ఆగస్టు 29: గుజరాత్ ప్రాంతానికి కొన్ని జిల్లాల నుంచి ఆహారధాన్యాలు ఎగుమతి చేయరాదని మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కొందరు స్థానిక వర్తకులకు సలహా ఇస్తున్నట్లు తెలిసినవిషయం గురించి కేంద్ర ప్రభుత్వానికి గుజరాత్ ప్రభుత్వం నివేదించింది.

ఈ విషయం గుజరాత్ పరిశ్రమల మంత్రి శ్రీ మణిలాల్ పాటేడు శాసన సభలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై తీసుకొనబోయే చర్యలకై రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నదనికూడా తెలిపారు.

నౌకానిర్మాణ యంత్రాల ప్రదర్శనం

విశాఖపటనంలో వచ్చే వారం నుంచి ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, ఆగస్టు 30: హిందూస్థాన్ నౌకా నిర్మాణశాలలో నౌకా నిర్మాణ సామగ్రుల ప్రదర్శన మొకటి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. దీని డైరెక్టర్ పాలక వర్గం అధ్యక్షులు శ్రీ జి. యల్. మెహతా సెప్టెంబరు మొదటి వారంలో దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. నౌకా నిర్మాణానికి గాను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న యంత్రాలు, తదితర సామానులు ఈ ప్రదర్శనంలో చూపుతారు. భారత పారిశ్రామికుల ద్వారా వీని ఉత్పత్తిని ప్రోత్సహించడం ఈ ప్రదర్శనం ప్రధాన లక్ష్యం.

హిందూస్థాన్ నౌకా నిర్మాణశాల పాలకవర్గం డైరెక్టరు కమొడోర్ బి. యన్. లేపీ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రదర్శనం ఉద్దేశ్యాలను వివరించారు. విదేశాలనుంచి కొన్న సామానుల దిగుమతివల్లనే భారత దేశంలో నౌకా నిర్మాణానికి ఇతర దేశాలలో కంటె హెచ్చు ఖర్చు అవుతున్నదన్నారు. నిన్న మొన్నటి వరకు కలపను మాత్రం దిగుమతి చేసేవారన్నారు. ఓడ ఖరీదులో సామానుల ఖరీదు నూటికి 55 వంతులు వుంటుందని, అందులో విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే సామాగ్రి నూటికి 80 వంతులని ఉదాహరించారు. ఈ సామగ్రులను వీలైనంతవరకు భారత దేశంలో ఉత్పత్తి చేసేటట్లు ప్రోత్సహించడమే ఈ ప్రదర్శనం ఉద్దేశ్యమన్నారు. ఇందులో ఈనౌకా నిర్మాణశాల అన్ని రకాలుగాను పారిశ్రామికులకు సహాయ పడగలదని హామీ యిచ్చారు. (స్వ. వి.)

గ్రామ సహాయకులకు మాధవరంలో శిబిరం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 26: పెంటపాడు పంచాయతీ సమితి ఆధ్వర్యాన రూపవరంలో యీనెల 18వ తేదీనుంచి 30వ తేదీవరకు గ్రామ సహాయకుల నిమిత్త శిబిరం నడిచింది. శ్రీ పి. సీతారామయ్య పతాకం ఆవిష్కరించారు. బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ టిక్కిన సుబ్బారాయుడు శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయము, పశుపోషణ, సంచాయకటు, సహకార సంఘాలు మొదలగు అంశాలనుగురించి ఆయాశాఖల విస్తరణాధికారులు ప్రసంగించారు. శ్రీ కే. రామకృష్ణారావు (వ్యవసాయ విస్తరణాధికారి) శ్రీ టి. సత్యనారాయణ (పశుపోషణ విస్తరణాధికారి) శ్రీ యన్. సి. పాండ్. వెంకన్న (సాంఘిక నిర్యాణ్యవర్తి) శ్రీ జి. రాజారావు (పరిశ్రమల విస్తరణాధికారి) శ్రీ వి. బలరామకృష్ణమూర్తి (సహకార సంఘం విస్తరణాధికారి) శ్రీ యన్. సి. రఘువాచారి, శ్రీ యన్. గోపాలకృష్ణమూర్తి ఉపన్యసించారు. 50 మంది శిక్షణార్థులకు హాజరైతే, శ్రీ జి. మార్కండేయులు వందన సమర్పణతో శిబిర కార్యక్రమం ముగిసింది. స్వ. ని.

కాఫీబోర్డుకు కొత్త అధ్యక్షులు

బెంగుళూరు, ఆగస్టు 29: శ్రీ ఎల్. మాజీ మంత్రి శ్రీ హెచ్. సీతారామయ్య కాఫీబోర్డు అధ్యక్షులుగా నియమితులైనారు. రెండేళ్లు యీ పదవిలో వుంటారు.

సెప్టెంబరు 19-న నెహ్రూకు కరాచీలో పౌరసన్మానం

అదేరోజు కాల్వనీటి ఒప్పందంపై సంతకాలు: ఇతర కార్యక్రమం

కరాచీ, ఆగస్టు 29: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రావల్పిండి నుంచి ఇక్కడకు వచ్చే నెల 18న వస్తారు. మరునాడు శ్రీ నెహ్రూకు స్వాగతమిస్తారు.

శ్రీ నెహ్రూ కరాచీకి సెప్టెంబరు 19 ఉదయం వస్తారు. వెంటనే జిన్నా సమాధి దర్శించి పూలనుచల్చు వుంచుతారు. అధ్యక్షుని భవనంలో విందు జరుగుతుంది. సాయంత్రం ఉభయులు కాల్వనీటి వప్పందంపై సంతకాలు చేస్తారు. సాయంత్రం పౌర సమ్మానం జరుగుతుంది. రాత్రి విందు, సత్కారం జరుగుతాయి.

మరునాడు అధ్యక్షుని భవనంలో అయూబ్ - నెహ్రూ చర్చలు సాగుతాయి. మధ్యాహ్నం ఉభయులు రావల్పిండి వెడతారు. అక్కడనుంచి ముర్రే కొండలపైకి వెళ్లి చర్చలు సాగిస్తారు. తిరిగి 22వ రావల్పిండికి వస్తారు. తరువాత లాహోరు వెడతారు. అక్కడ చరిత్రాత్మకమయిన మొగల్ గార్డెన్‌లో శ్రీ నెహ్రూకు పౌరసన్మానం జరుగుతుంది. సెప్టెంబరు 23-న శ్రీ నెహ్రూ ఢిల్లీకి తిరిగివెళ్లేముందే సంయుక్త ప్రకటన లాహోరులోనే వెలువడగలదు.

శ్రీ నెహ్రూ వెంట కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి శ్రీ మహీద్ మహమద్ ఇబ్రహీం, కాల్వనీటి చర్చలకు భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ యన్. డి. గులాటీ, వస్తారు. కాని 20 తేదీనే తిరిగి ఢిల్లీకి ఆ ఇద్దరూ వెళ్లిపోతారు. తతిమా మూడురోజులు భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయి, శ్రీ నెహ్రూవెంట ఉంటారు.

సెప్టెంబరు 19 న సంతకాలు జరిగేటప్పుడు ప్రపంచబ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ డబ్ల్యు. ఎ. ఇ. ఇలిఫ్, తదితర నిపుణులు కూడా వుంటారు.

ప్రధాన మంత్రికి బాజ్‌పాయ్ సూచన

హైదరాబాద్, ఆగస్టు 29: పాకిస్తాన్‌కు గాని, చైనాకు గాని భారత భూభాగమును భూదానం చేసేందుకు వీలులేదు అని నిన్న సాయంత్రము ప్రతాప్‌సింగ్ జీ కోఠీలో బహిరంగ సభలో మాట్లాడుతూ పార్లమెంటుసభ్యులు శ్రీ ఎం. ఎస్. బాజ్‌పాయ్ చెప్పారు.

కాశ్మీర్‌లోని అక్రమిత ప్రాంతాలను తిరిగి ఇచ్చివేయ వలసిందిగా శ్రీ నెహ్రూ పాకిస్తాన్‌ను కోరాలనికూడా చెప్పారు.

ఇంతేగాక శ్రీ నెహ్రూ పండితుడు కూడా గనుక రావల్పిండి నుండి ఢిల్లీకి ఏదైనా దక్షిణ పుచ్చుకొని మరీ రావాలని శ్రీ బాజ్‌పాయి అన్నారు.

గడ్డి కోసికొనుటకు హక్కు వేలము

హెచ్. ఇ. హెచ్. నైజాంవారి ప్రైవేట్ ఎస్టేటునకు చెందిన కంచెలలోని గడ్డి 1960 సెప్టెంబరు 11 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు సెక్రటరీవారిని కలుసుకొనవలెను. అట్టివారు కలెక్టరుగారినుండి పొందిన సాల్వెంటీ సర్టిఫికేటు ముందుగా దాఖలు చేయవలెను.

(మేనేజింగ్ కమిటీవారి ఉత్తర్వులతో)
సెక్రటరీ, మేనేజింగ్ కమిటీ
హెచ్. ఇ. హెచ్. ది నైజాము ప్రైవేట్ ఎస్టేటు, హైదరాబాద్ (ఎ.పి.)

మా కాల్వలు, పిల్కు వస్త్రములు విక్రయించుటకు డీలెంట్లు కావలెను. కాంపిల్సు ఉచితం. Bharat Knitting Works, Ludhiana (Punjab).

రెడ్డి అండ్ కో. 1920 విత్తనాలు
శ్రీకృష్ణాశ్రమము, గోపాలపురం H.O. తూర్పుగోదావరిజిల్లా
బొల్లి, మేహపొడ, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగుసలహా ఉచితం

ముఖ్యమంత్రి, నరోత్తమ రెడ్డిపై విశ్వాస నిరూపణకు యత్నం

జిల్లాజిల్లాకు కార్యకర్తలతో సంఘాలు: మంత్రివర్గం మార్పు తగదని శ్రీ అలూరి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవాళ మధ్యాహ్నం బంజారా కొండలో మంత్రి రంగారెడ్డిగారి బసలో జరిగిన కార్యకర్తల శాసన సభ్యుల సమావేశములో మాట్లాడుతూ మంత్రివర్గానికి, ప్రదేశ్ కాంగ్రెసుకువున్న సన్నిహిత సంబంధాన్ని చెడగొట్టడానికి మంత్రివర్గాన్ని మార్చడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని తొలగించటానికి ఐక్యసంఘటన చేస్తున్న యత్నాలను తీవ్రముగా ఖండించారు. శాసన సభా కాంగ్రెసుపక్ష నాయకుడు శ్రీ సంజీవయ్యలోను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డిగారిలోను ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సంపూర్ణవిశ్వాస మున్నదని రుజువు చేయాలన్నారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు పీడితల రంగారెడ్డి, కల్లూరి చంద్రమౌళి, పట్టాభిరామారావు, శ్రీమతి మనూమా బేగం, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నూకల నరోత్తమరెడ్డి ప్రభృతులు వచ్చారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తమ ప్రసంగంలో కాంగ్రెసుసంస్థపుట్టు పూర్వోత్తరాలను, గతి ఇరవై విశ్వేళలో ఈ సంస్థయొక్క చరిత్రను చెప్పారట.

శ్రీ సత్యనారాయణరాజు ఇంకా యీ భావాలు వెల్లడించినట్లు తెలుస్తున్నది: ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక సంజీవరెడ్డిగారి నాయకత్వాన ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా కాంగ్రెసుపక్షానికి సన్నిహిత సంబంధము వుండటమువల్ల వారి మంత్రివర్గము సాఫీగా నడచింది. వారి విజయానికి ఈ రెండు శాఖలకు వారే మెత్తము నాయకులుగా వుండటమే ప్రధాన కారణము. ఇప్పుడు ప్రభుత్వాన్ని నడుపుతున్నవారు కూడా శ్రీ సంజీవరెడ్డిగారి అనుచరులు, సహచరులే, వారేమీ పరాయివారుకారు. ఇప్పుడు శ్రీ సంజీవయ్య మంత్రివర్గము సౌష్ఠవముగా, సమర్థవంతముగా జయప్రదముగా అభ్యుదయ కార్యకలాపాలను నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని ఎంతో చూరగొన్నది. ప్రదేశ్ కాంగ్రెసుకు, శాసనసభా కాంగ్రెసు పక్షానికి చక్కని సహకారము వుంటోంది. ముఖ్యమంత్రి హరిజనుడై నందనే గాదు నాలుగు మంత్రివర్గాల్లో చక్కని అనుభవము గలిగిన ప్రజాశాలి. పేదసాదల కష్టనిష్ఠురాలను ఆలించి పాలించగల కరుణాపూరిత హృదయుడు. ఆయన నిష్కళంకమైన ప్రవర్తనము, వినయము ప్రజా హృదయాల్లో ఆయనకు అపూర్వమైన అనురాగాన్ని సంపాదించినవి. భారతదేశములోనే అట్టి ముఖ్యమంత్రి దుర్లభము. ఎనిమిది మాసాల క్రితము ఆయనను మనము ఏకగ్రీవముగా నాయకునిగా ఎన్నుకున్నాము. ఆయన ఏర్పాటుచేసిన మంత్రివర్గము అన్ని వర్గాలకు ప్రాతినిధ్యము వహించినదని అందరి మెప్పును పొందినది. అటువంటి మంత్రివర్గమును భగ్నము చేయడానికి ఈ ఐక్యసంఘటన ఎందుకు యత్నిస్తోందో దురాగ్రహముగా వున్నది.

'ఈమంత్రివర్గము వున్న కొద్దినెలల్లో గర్వించతగిన, ఘనమైన కార్యాలనే చేసిందికాని నిగ్గుపడవలసిన పనులేమీ చేయలేదు. వెనుకబడి జాతులకు చెందిన సమర్థమైన నాయకుని, మంత్రివర్గాన్ని ఐక్యసంఘటనకు చెందిన వారు అగ్రవర్గాలవారు ఎందుకు కదపాలని అనుకుంటున్నారో తెలియదు. ప్రజలు దీనిని ఎంతమాత్రము హర్షించ జాలరు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని గూడా ఈమధ్యనే ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. వారు వుత్సాహవంతులు, యువకులు, సంస్థను నడపడములో అనుభవము వున్నవారు. వారిని కూడా మార్చాలని ఎందుకు యత్నిస్తున్నారో తెలియదు. మంత్రివర్గానికి సంస్థకు సన్నిహిత సంబంధము సహకారము వున్నప్పుడే మంత్రివర్గము జయప్రదముగా నిర్వహించ సాధ్యమవుతుంది. ఇప్పుడు మంత్రివర్గానికి సంస్థకు వున్న స్నేహాన్ని, సహకారాన్ని చెడగొట్టడానికి ఐక్యసంఘటనవారు చేసే యత్నాలను అరికట్టాలి. ఇంతకాలముగా వుంటున్న ఐకమత్యమును అవిచ్ఛిన్నముగా కొనసాగేటట్టు కాంగ్రెసు కార్యకర్తలు చూడాలి. ప్రజలకు కాంగ్రెసుసంస్థ, మంత్రివర్గము చేసిన మేళ్లను నచ్చి చెప్పాలి.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో నాలుగు స్థానాలను మనము సంపాదించాము. ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులకు పరిస్థితులను బోధ పరుస్తే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునియెడ వారు సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడించ గలరు. కాంగ్రెసు సంస్థను, మంత్రివర్గాన్ని బలపర్చడానికి కాంగ్రెసు కార్యకర్తలు శాసనసభ్యులు యత్నాలు చేయాలి.

మంత్రివర్గానికి ప్రదేశ్ కాంగ్రెసుకు వున్న సంబంధాలు చెడకుండా, వున్న సంబంధాలను బలపరచే చర్యలు తీసుకోవాలని శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి, కల్లూరు సుబ్బారావు ప్రభృతులు హెచ్చరించారని తెలుస్తోంది. కాంగ్రెసు కార్యకర్తలను అప్రమత్తులుగా చేసి సంస్థను బలపరచే చర్య తీసుకోవడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎడ ప్రజలకు గల విశ్వాసాన్ని మరింత పటిష్టము చేయడానికి ప్రతి జిల్లాకు ఒక సంమాన్ని వేయనిశ్చయించారు.

కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ చాలా మంచిది

క్రిమిరోగాన్ని నివారించగల వేప మూలతో అంతైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి శీఘ్ర చర్మానికి కూడా వారగగినది. మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే మరగ చర్మ రంధ్రాలలోనికి పోయి శుభ్రాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి మట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్మల్ని మరింత పరిశుభ్రంగా దోషంలా ఉత్సాహంగాను వుంచగలదు.

మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

చైనా రష్యాల తగాయిదాపై కమ్యూనిస్టు అధినాయక సభ

కృశ్చేవ్ సూచన: పెకింగ్ నిరాకరిస్తే కొరియామద్దతుకు రష్యాప్రధాని ప్రయత్నం

వాషింగ్టన్, ఆగస్టు 29: కమ్యూనిస్టు ప్రాతిపదిక సిద్ధాంతాలను గురించి సోవియట్ యూనియన్, చైనాలమధ్య నడుస్తున్న వివాదంలో, ఉత్తర కొరియా తదుపరి 'యుద్ధరంగం' కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ చైనా నాయకుడు శ్రీ మావ్ సేటుంగ్‌లు కలుసుకొని తమ వివాదాన్ని గురించి, కమ్యూనిస్టు అధినాయక సభ ప్రతిపాదనను గురించి చర్చించుకోటానికి, చైనా సరిహద్దునే ఉన్న ఉత్తర కొరియా తటస్థ కమ్యూనిస్ట్ దేశం కౌంటట్టి తగి ఉన్నదని ఇక్కడి పరిశీలకులు సూచిస్తున్నారు.

ప్రపంచంపై కమ్యూనిజాన్ని బలవంతంగా రుద్దే యత్నంలో అణ్యుద్ధాన్ని గురించి భీతిపడవలసిన అవసరంలేదని పెకింగ్ పత్రికలలో సూచించబడిన చైనా కమ్యూనిస్టుల భావాలను గురించి ఈ వివాదం బయలుదేరింది.

చైనా ఆశయాలకు ప్రతిగా పాశ్చాత్య దేశాలతో శాంతియుత సహజీవనాన్ని పాటించాలన్న శ్రీ కృశ్చేవ్ సిద్ధాంతానికి మద్దతు సాధించటం కోసం ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు 'పెకింగ్ వ్యతిరేక పత్రిక' అని వ్యవహరించబడుతున్న ఒకపత్రాన్ని మాస్కో పంపినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుచైనా అప్పటికీ లొంగకపోతే, మావ్ తోగల ఈ తగాదాలో తన పక్షం వహించవలసినదిగా శ్రీ కృశ్చేవ్ ఉత్తరకొరియా నాయకులను కోరుతారని భావిస్తున్నారు.

ఉత్తరకొరియా, కమ్యూనిస్టు ప్రపంచంలో గోప్రమీదిపల్లి వాటంగా ఉన్నట్లు అభిజ్ఞులు చెపుతున్నారు. ఉత్తర కొరియా, కొరియా యుద్ధంలో చైనానుంచి భారీసహాయం స్వీకరించటాన్నిబట్టి, పెకింగ్‌లో నిరోధం తెచ్చుకునేటంతి దూరం పోకపోయినా, కొంతవరకు సోవియట్ యూనియన్ వైపే మొగ్గుతున్నట్లు కనిపిస్తుంది. సోవియట్ యూనియన్ చైనాను ఉపేక్షించి చైనా నిరాకరిస్తే మాత్రం, శ్రీ కృశ్చేవ్ ఇక విధిగా ఈ తగాదాను పెంచుకోవలసి వస్తుందనీ ఆప్పుడు ఉత్తరకొరియా యాను తనవైపు తిప్పుకోటానికి ఆయన యత్నిస్తారనీ అభిజ్ఞవర్గాలు జోస్యం చెపుతున్నారు.

ఏమైనప్పటికీ ఈ ఉభయ దేశాల సంబంధాలు ఇంకా క్షీణించిపోవటం ఖాయమని సోవియట్ వ్యవహారాలు తెలిసినవారు అంటూ ఉండగా చైనా సంగతులు తెలిసినవారు మాత్రం అంతటి ఆశలు పెట్టుకోవటం తగదని హెచ్చరిస్తున్నారు.

కమ్యూనిస్టు చైనాను దూరప్రాచ్యంలోని యుగోస్లావియాగా సోవియట్ యూనియన్ పరిగణించవలసి వుంటుందనీ ఈ రెండవ వర్గంవారు సూచిస్తున్నారు.

పార్టీ సమావేశాలలో ప్రభుత్వం పైకి వెల్లడి చేయవచ్చునా?

మైసూరు శాసనసభలో చర్చ

బెంగుళూరు, ఆగస్టు 29 ప్రభుత్వ పథకాలను మంత్రులే కాంగ్రెసుపార్టీ సమావేశాలకు తీసుకు వెడుతున్నారని, అధికారులు తయారుచేసిన నోట్సు, మినిట్సు, చదువుతున్నారని, కనుక ఈ విషయాలు గురించి చర్చించాలని కోరుతూ ప్రజాసోషలిస్టు, స్వతంత్ర, సభ్యులిద్దరూ శాసనసభలోను, శాసనపరిషత్తులోను, ప్రతిపాదించదలచిన రెండు విరామతీర్మానాలకు సభాపతి, పరిషత్తు అధ్యక్షులు అనుమతి నిరాకరించారు. పార్టీసమావేశాలలో ఇవి సదవగా విన్న సభ్యులే ఇందుకు సాక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు. పైళ్లు చదవటంద్వారా అధికార రహస్యాలేవీ బెల్లడికావటం లేదని ముఖ్యమంత్రి శ్రీ జెట్టి జవాబిచ్చారు. సభ్యులడిగిన ప్రశ్నలు, సంబంధాలకు తగు సమాధానాలివ్వటమే మంత్రులుగావుండిన కాంగ్రెసువారులు చెయ్యవలసినదనీ, వారికి పార్లమెంటరీ పద్ధతులు బాగా తెలుసనీ కనుక ప్రతిక్షణంలోవచ్చే ఇటివంటివాటిని నమ్ముకువద్దనీ శ్రీ జెట్టి కోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో నాలుగు స్థానాలను మనము సంపాదించాము. ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులకు పరిస్థితులను బోధ పరుస్తే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునియెడ వారు సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడించ గలరు. కాంగ్రెసు సంస్థను, మంత్రివర్గాన్ని బలపర్చడానికి కాంగ్రెసు కార్యకర్తలు శాసనసభ్యులు

ఖిలాయ్ ఫ్యాక్టరీ కొనుగోళ్లు

ప్రతే కపోలీసుశాఖ దర్యాప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: ఖిలాయి ఉక్కు కర్మాగారం నిర్వాహకులు చేసిన కొన్ని కొనుగోళ్ళ గురించి ప్రత్యేకపోలీసుశాఖ దర్యాప్తుచేస్తున్నదని కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో శ్రీ వి. పి. కుక్లాకు చెప్పారు.

"ఈ కొనుగోళ్ళు 1957-58 లో బొంబాయినుంచి జరిగినవి. ఉక్కుకర్మాగారం పనులలో సంబంధుకు రకం కొన్నారు పరిశీలించేటం జరిగింది కలకత్తానుంచి కొన్ని విద్యుత్ పరికరాలు కొనగోలు చేయటం కూడా దర్యాప్తులో వున్నది."

పిడుగుపడి 8 మంది కార్మికుల మరణం

విశాఖజిల్లా జామిగ్రామంలో దుస్సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30: విశాఖపట్నం జిల్లా, జామి గ్రామంలో ఆగస్టు 27 వ తేదీన పిడుగుపాటు బలన క్వారీ కార్మికులలో ముగ్గురు మొగవారు ఆయిదుగురు స్త్రీలు మరణించారు.

జామి గ్రామానికి అగ్నిమైలు దూరంలో వున్న క్వారీలో నంపయిందని పని చేస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు అకస్మాత్తుగా వాన ప్రారంభం కాగా 30 మంది దగ్గరిలో వున్న దేవాలయంలో దూరారు. ఆ తరువాత పిడుగుపడి ఆ అదురుకు 30 మంది క్రింద పడిపోయారు. వెంటనే వీరిని చికిత్స నిమిత్తము జమీలోని లోకల్ ఫండ్ ఆస్పత్రికి చేర్చారు కాని గాయాలతో ముగ్గురు పురుషులు ఆయిదుగురు స్త్రీలు చనిపోయారు. మిగిలినవారు చికిత్స పొందుతూ పరక్షితులుగా వున్నారు. ఈ సంఘటనలో ఆస్తి నష్టం ఏమీ లేదు.

నవీన-బస్‌బాడీ నిర్మాత ఏం తెలుసుకోవాలంటే...

బస్ బాడీ పరిశ్రమ నైపుణ్యం అనుభవం
పునాదులుగా గల్గి విశిష్టపర్చబడిన పరిశ్రమ

ఇప్పటికి 30 సంవత్సరాల పైబడి టివియస్ వారు అన్ని అవసరాలకు తగినట్లుగా బస్ బాడీలను నిర్మిస్తున్నారు బస్-బాడీ నిర్మాణంలో ఇట్టి ఆమ్యాయమైన అనుభవం నైపుణ్యంవల్ల టివియస్ వారు తేలికైనప్పటికి బలిష్ఠమైన బాడీలను నిర్మిస్తున్నారు. కావలసినంత విశాలమైన కూర్చోడానికి ఎరంతో తక్కువ నిర్వహణ ఖర్చుతో ఏళ్ల తరబడి మన్నుతుంది.

మీ చిత్తంవచ్చినట్లు ఫార్గో, అలోక్ లేల్యాండ్, కామెట్, బెడ్‌ఫర్డ్, డెవర్‌లెట్, తాతా మెర్సిడెజ్ బెంజ్ మొదలైన ఏ ఛాసీలమీదైనాసరే బస్ బాడీలను టివియస్ వారు నిర్మిస్తారు.

టివియస్ బాడీయాలో గొప్ప బాడీ నిర్మాణ సంస్థ - సాలీనా 700 పైన బాడీలు నిర్మిస్తారు.



ప్రయాణీకుల సౌకర్యము: నేటి బస్ ప్రయాణీకుడు మంచి సౌకర్యాలను కోరతాడు కాబట్టి కూర్చోడానికి వసతి అమరికలను పరిశోధించాలి ముందుగా.

డ్రైవర్ కూర్చునే కాబ్: జనసమర్థమైన రోడ్డు పెరిగిపోయే రహదారి ఇరుకాటమువల్ల డ్రైవరుకు బాగుగా కనిపించేటట్లుండాలి.

బలిష్ఠమైన బాడీ: పైరులమీద బస్‌బాడీ అతి తేలికగా ఉండి కచ్చా రోడ్లమీది దెబ్బలు తట్టుకునేట్లుండాలి.

TVS
టి. వి. సుందరమ్ అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై
బ్రాంచీలు: తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - సేలమ్ - కోయంబత్తూరు.



అఫ్గన్—జషాన్ ఉత్సవాలలో పాల్గొనేనిమిత్తం భారతబృందం ఒకటి ఆగస్టు 23-న ఢిల్లీనుంచి కాబూలు బయలుదేరి వెళ్ళింది. ఎడమనుంచి ఆరవవారు పార్లమెంటుసభ్యుడు, ఈ బందం నాయకుడు అయిన శ్రీ జమాల్ క్వాజా.

నూనెధర తగ్గించకపోతే విదేశీ కంపెనీలకు భవిష్యత్తు లేదు

కేంద్ర మంత్రి మాలవీయ హెచ్చరిక: ప్రభుత్వ రంగంలో పరో నూనెశుద్ధి కర్మాగారం స్థాపించనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29: విదేశీనూనె గుత్తవ్యాపారులు తమ విధానాలను మార్చుకొని ధరలను తగ్గించకపోతే ఈ దేశంలో వారికి మంచి భవిష్యత్తు ఉండజాలదని కేంద్ర ప్రభుత్వ నూనె, గనులశాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు హెచ్చరించారు.

గుజరాత్ ప్రాంతంలో ప్రభుత్వరంగంలో మూడవ నూనెశుద్ధికర్మాగారాన్ని ఏర్పాటుచేయదలచినట్లు ఆయన వెల్లడించారు.

ముడినూనె దిగుమతి విషయంలో ప్రభుత్వ విధానంపై పార్లమెంటులో జరిగిన చర్చసందర్భంగా శ్రీ మాలవీయ పెవిభంగా హెచ్చరిస్తూ పెట్రోలియం ఉత్పత్తులనూ ముడినూనెలనూ బేలయినంత చౌకగా సేకరించటమే ప్రభుత్వ విధానమని వివరించారు.

ముడినూనె ధరల విషయంలో విదేశీ కంపెనీలు ప్రకటించిన తగ్గింపు ధరల రొడెల తమ అసంతృప్తిని వెల్లడిస్తూ, అనేక సంవత్సరాలుగా మనతో సహకరిస్తూ వచ్చిన ఈ విదేశీ కంపెనీలు తమ ధరలను మరికొంత తగ్గించేందుకు ఆలోచించగలవనే ప్రగాఢ ఆశాభావాన్ని శ్రీ మాలవీయ వెల్లడించారు.

ముడినూనె విషయం జేశంలోని విదేశీ కంపెనీలు ప్రకటించిన ధరల తగ్గింపు కంటె రష్యావారి నూనెధరలు మరలు కొద్దిగా ఆకర్షణీయంగా ఉన్నాయని శ్రీ మాలవీయ వివరం చేశారు. అయితే సోవియట్ ముడినూనెను మన దేశంలోని విదేశీ కంపెనీలు శుద్ధిచేయటానికి నిరాకరించినందున ఆ పేరాన్ని వినియోగించుకోలేకపోయామని శ్రీ మాలవీయ వివరం చేశారు.

దేశంలో ప్రభుత్వరంగంలో సాధ్యమైనన్ని నూనెశుద్ధి కర్మాగారాలను స్థాపించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు కూడా ఈ సందర్భంలో శ్రీ మాలవీయ వివరించేశారు.

మన సొంత నూనెశుద్ధికర్మాగారాలే నూనెకు సంబంధించిన ఆర్థికవిషయాలను నిర్ణయించగలుగుతాయి. అది రవాణాసందర్భమే కానివ్వండి, పారిశ్రామికం కానివ్వండి, మరేదైనా కానివ్వండి ఈనూనెశుద్ధికర్మాగారాలే మనఆర్థికవిస్తరణకు దోహదంచేస్తాయి" అని శ్రీ మాలవీయ అన్నారు.

కాంబే, అంకాలేశ్వర్ ప్రాంతాలలో ఉత్పత్తి అవుతున్న ముడినూనెను శుద్ధిచేయటానికి గుజరాత్ లో ప్రభుత్వరంగంలో మూడవ నూనెశుద్ధి కర్మాగారాన్ని స్థాపించటానికి ఈ సంవత్సరాంతాన ప్రభుత్వం పథకాలు తయారు చేయటం ప్రారంభిస్తుందనీ శ్రీ మాలవీయ వివరించారు.

కాంబేలోని ముందటి బావినుండి రాబోయేసంవత్సరం మధ్యకాలంనుండి నూనె ఉత్పత్తిచేయటం ప్రారంభమౌతుందని శ్రీ మాలవీయ ప్రకటించారు. గుజరాత్ లోని ఏదో ఒక ప్రాంతంలో ప్రభుత్వరంగంలో ఒక నూనెశుద్ధి కర్మాగారాన్ని స్థాపించే పరకూ ఈనూనెను బొంబాయిలోని విదేశీనూనె శుద్ధి కర్మాగారాలు శుద్ధిచేయగలవని శ్రీ మాలవీయ వివరించారు.

పెట్రోలు ఉత్పత్తుల పంపిణీ వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టబోతున్నదనీ, ప్రభుత్వ రంగంలో ఇది ఒక ప్రసిద్ధ ఘట్టమని శ్రీ మాలవీయ అన్నారు. ఈ నూనెను ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి తీసుకొని జళ్ళుటానికగల రోడ్డు రైలురవాణా ఖర్చులను తగ్గించటానికి గాను నూనెశుద్ధి కర్మాగారాల నుండి వివిధ ప్రాంతాలకు అనేక గొట్టాలను ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు శ్రీ మాలవీయ వెల్లడించారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చలో పాల్గొన్న అత్యధిక సంఖ్యాకులు ప్రభుత్వరంగంలో నూనె పరిశ్రమాభివృద్ధిని సమర్థించారు. రష్యా ముడినూనెను శుద్ధిచేయటానికి తిరస్కరించినందుకూ తమ నూనెధరలను సరిగా తగ్గించుకోనిష్టపడనందు కూ విదేశీ నూనెకంపెనీల విధానాన్ని సభ్యులలో చాలమంది నిశితంగా విమర్శించారు.

ఈ చర్చ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ పి. జి. డెవ్ మూడు విదేశీ నూనె కంపెనీలతో నూనెశుద్ధికర్మాగారం నిర్మాణ సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం దూరదృష్టి రహితంగా ఉందని విమర్శించారు. ఈ సందర్భముగా ప్రభుత్వం విదేశీ మారకద్రవ్యపు కొరతిను దృష్టిలో వుంచుకొని దానికి తగిన నూతాలను సుల్లేఖించి ఒప్పందంలో సంతకం చేయాల్సిందనిఆయనఅన్నారు. ఈ శుద్ధి కేంద్రాలలో శుద్ధిచేయాల్సిన ముడినూనెను ఏలాభసాటిప్రాంతంనుండి అయినా తెప్పించుకునేందుకు అవకాశాలు కలుగజేసే ఉండవలసిందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యాపారదక్షత లేదనికూడా ఆయన నిశితంగా విమర్శించారు. ఈసందర్భంగా రష్యా ముడినూనె సరఫరాను దేశం వదులుకోవాల్సిన పరిస్థితిని ఆయన సభకు గుర్తు చేశారు. ప్రజా శ్రేయస్సుదృష్ట్యా నూనెకు సంబంధించిన సరియైన ఆర్థిక విధానాన్ని రూపొందించాలనీ, విదేశీ నూనెలు ఇన్ని సంవత్సరాలుగా ఒప్పందంక్రింద తాము పొందుతున్న సౌకర్యాలు గురించేటట్టు చేయాలనీ, ఆ కంపెనీలు తమస్వార్థాన్నే కాక ఈ దేశప్రజల శ్రేయస్సునుకూడా గమనించాలనీ ఆయన అన్నారు.

ఓమన్ నాయకులకు ఇరాక్ మద్దతు

ప్రధాని కాశిం వెల్లడి

బాగ్దాద్, ఆగస్టు 28 సుస్కాట్, ఓమన్ సుల్తాన్ పై పోరాటం సాగిస్తున్న ఓమన్ నాయకులకు తాత్విక కోత్తి యుద్ధ పథకాన్ని సూచించారనీ, దానిని వారు జయప్రదంగా ఆచరణలో పెట్టారనీ ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాసిం ఇవాళ వెల్లడించారు.

ఓమనీలకు ఇరాక్ విమానాలద్వారా ఆయుధాలు పంపిందని కూడా ఆయన తెలిపారు.

ఒమాన్ ఇమామ్ సేవలు కొన్ని సంవత్సరాలనుంచీ సుల్తాన్ పై తిరుగుబాటు సాగిస్తున్నాయి. సుల్తాను బ్రిటిష్ తో చేసుకొనివున్న స్నేహసంధి ననుసరించి బ్రిటిష్ సేనలు కొన్ని ఆయనకు మద్దతుగా వున్నాయి.

గతనూనంలో ఓమాన్ లో సల్లురు బ్రిటిష్ సైనికులు చంపబడినారనీ, బ్రిటన్ అక్కడికి అదనపుబలగాలను పంపిందనీ వార్తలు ప్రచారంకాగా, బ్రిటిష్ అధికారులు అదంతా పట్టేదన్నారు.

సర్కార్ పాలిటెక్నిక్, పంచలిపట్నం

డైరెక్టెన్, లైన్‌మెన్, రేడియో సర్వీసింగ్ కోర్సులు

కొత్త తరగతి, ఎస్ ఎస్.ఎల్.సి. చదివినవారికి ఒక సం॥ కోర్సులు అనుభవ కాలుర్నైన ఇంజనీర్లచే నడుపబడుతున్నవి. ప్రభుత్వ మెంటు పరీక్షలకు తర్ఫీదు చేయబడుతుంది. ఫ్రీ బోర్డు అయినవారికి నెలకు రూ॥ 75 నుండి 100 వరకు జీతములు గల ఉద్యోగములు సులభముగా లభించగలవు. క్రమమైన పద్ధతులలో వర్క్‌షాప్, ప్రాక్టికల్, లేబరేటరీ, ట్రైనింగ్ ఇవ్వబడును. ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారంలకు 25 న. పై॥ ప్రిన్సిపాల్‌కు పంపండి.

ఎస్. టి. జ్ఞానప్రకాశం, ఎం.ఇ., ఎ.ఎం.ఐ.ఇ.,
(రి. సూపరింటెండింగ్ ఇంజనీర్), ప్రిన్సిపాల్.

మెండరు నోటీసు

1960 సంవత్సరము సెప్టెంబరు నెల 15 వ తేది నాటి 4 గంటలవరకు కర్నూలు జిల్లా పంచాయతి సమితి కార్యాలయములో యీ దిగువ పంతికము చేసినవారికి సీలుచేసిన టెండర్లు కంట్రాక్టుదారులవద్దనుండి తీసుకొనబడును. టెండరు అదే రోజున నాటి 4-30 గంటలకు హాజరుకాబడు కంట్రాక్టుదారుల, లేక వారి ఏజంట్ల యెదుట తెరవబడును. టెండరుఫారములు 12-9-60 తేదీలోగా సమితి కార్యాలయమునుండి "దేవనకొండ పంచాయతి సమితి" పంపుకు రు. 8-07 వ తిరిగి ఖజానాలో చెల్లించి, అర్జీతోగూడ సదరు చలానాను పంపి టెండరు ఫారమును పొందవచ్చును. కారణము లేకయే టెండరును మంజూరు చేయకుండా యుండే హక్కును బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కలిగియున్నారు. టెండరు మొత్తము అమోదింపబడిన అభివృద్ధి పనులకు మొత్తము పంటనే వాపసు యివ్వబడును.

పనుల వివరములు

పని పేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు మొత్తము
	రు.	రు.
1. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారి గృహము	10,200	255
2. విస్తరణాధికారుల మొదటి బ్లాకు జత గృహములు	14,500	850
3. విస్తరణాధికారుల రెండవ బ్లాకు జత గృహములు	14,500	850
4. విస్తరణాధికారుల మూడవ జత గృహములు	14,500	850

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, దేవరకొండ.

గొప్ప పనితనము పరిక్రాంత్ర స్టైలు... నేషనల్ ఎక్కో మోడలు ఎ-744



నేషనల్-ఎక్కోవారి నవీనమైన మోడలు ఎ-744 రేడియోను మీరు మెచ్చుకొంటారు. దాని మేడిమైన డిజైను, సౌకర్యము మరియు వివిధం వలన అది మీద మొంపుగా ఉంటుంది మరియు వినుటకు యింపుగా ఉంటుంది. దాని మీద ప్రోగ్రాములు ఎంతో శ్రావ్యముగా కూడా ఉంటాయి.

మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారి నైనా దానిని ఉచితముగా పెట్టమని వినండి.

అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి.

మోడలు ఎ-744: పొగడైన వ్యాపిపెట్‌గల ఎసి రేడియో. 4 బ్యాండులు. 9 విరామలుగా పనిచేసే 6 'వాల్వ్' బాల్వులు. షియానో-కి బ్యాండ్ స్పెక్షన్: టేప్ రికార్డ్ రుకు ప్రత్యేకమైన ఏర్పాటు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 415/- నెట్ స్థానిక పన్నులు అదనము

ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి

—అని 'మాస్టర్ వాయిస్' చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - పాట్నా - మద్రాసు - బెంగుళూరు
ఢిల్లీ - సికిందరాబాదు

IWT-GRA.396

కుచేల - సుచేల

కుచేల: వాడు నేను క్లాస్‌మేట్సు. నన్ను ఆనమాలు పట్టనట్టు నట్టేస్తాడు ఇప్పుడు. ఇంతకీ క్లాసులో వేసే పస్టు.



సుచేల: ఊరికి ఆత్మగర్షణ ఎందుకు? నీ బట్టలను నిందించుకోవాలి....

కుచేల: బట్టలా! విటిమీద పెట్టి డబ్బుతో ఈ ఊరంతా కొనగలను ఇప్పుడు.

సుచేల: అవవచ్చు. నీవు సరియైనవి తీసుకోలేదు. బిన్నివారి సూటింగులు ఎందుకు కొనగూడదు. బిన్నివారి విశిష్టత ఉత్పత్తిని నిగ్రహిస్తూంది. కంటికి కనిపించకుండా బట్టలలోకి వచ్చే లోటుపాట్లను ఎప్పటికప్పుడు తయారీలో సరిచేస్తారు. అందుచేత బిన్నివారి సూటింగులు చాలాకాలం జలజల్లాడుతూ మన్నుతాయి.

BINNY - a great name in textiles

బిన్నీ - బట్టలకు పెరుబడ్డది

బిన్ని బట్టలకు పేదవర్గాది. ఏటా బిన్నివారు సుమారు 8 కోట్ల గజాల బట్ట తయారు చేస్తున్నారు. వారివి కొన్ని రకాలు:

పర్టింగులు - కాకీ డ్రిల్లులు - చలువచేసిన మరియు రంగు డ్రిల్లులు ఆంగ్లీజీ సూటింగులు - టస్సూరులు - యూనియన్ ఫ్యాబిక్స్ - తువ్వాళ్లు శిల్కు చీరలు - రగ్గులు వగైరా.

గుర్తుంచుకోండి: మీకు కావలసిన బిన్నీబట్ట, అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద కంట్రోలురేటుకు లభిస్తుంది.

WE STOCK
QUALITY FABRICS
BINNY & CO. MADRAS LTD

ది బకింగ్‌హామ్ & కర్నాటక్ కంపెనీ లిమిటెడ్
ది బెంగుళూరు మిల్స్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
మ్యానేజింగ్ ఏజెంట్లు: బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

విజయవాడ జవళి వర్తకుల సభ

26 వ వార్షికోత్సవం: కొత్తకార్యవర్గం ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 27: ఈ పట్టణ వస్త్రవ్యాపార సంఘం 26 వ వార్షికోత్సవం ఆంధ్ర శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన జరిగింది.

శ్రీ మూటూరు సూర్య ప్రకాశం జాతీయజండాను ఎగురవేశారు. ఉదయం నగరవీధులనుండా ఊరేగింపు జరిగింది.

హైదరాబాదులో కన్నా విజయవాడలో టోకువస్త్ర వ్యాపారస్థులు అధికంగా ఉన్నారనీ, ఇక్కడి పోలీసు యీ వ్యాపారంలో బిదుకోట్ల తూపాయల వ్యాపారం సాగడం కొవ్వుకోవద్ద విషయమనీ శ్రీ రాజు అన్నారు.

శ్రీ మూటూరు సూర్యప్రకాశం సభను ప్రారంభిస్తూ యీ సంఘం తరఫున పత్రిక లేదా మాసపత్రికను నిర్వహించవలసి వదిగా సూచించారు. శ్రీయుతులు కె. వి. రామారావు, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, టి. మల్లికార్జునరావు, జి. లక్ష్మణస్వామి, డి. ఆంజనేయులు మాట్లాడారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ తేలప్రోలు బలకోటేశ్వర్లు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ మూటూరు రామచంద్ర ప్రకాశీయులు నివేదిక సమర్పించారు.

వచ్చే సంవత్సరానికి యీ క్రింది వారు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు; ఉపాధ్యక్షుడు: శ్రీ గ్రంథి రఘునాథరావు; కార్యదర్శి: శ్రీ మూటూరు రామచంద్ర ప్రకాశరావు; సహాయ కార్యదర్శి: శ్రీ కలువాడి పాండురంగయ్య; సభ్యులు: శ్రీయుతులు గ్రంథి లక్ష్మణస్వామి, గోపు వెంకటసుబ్బయ్య అర్య, గొల్ల పాపకాలరావు, కొప్పరావూరి సత్యనారాయణ, తేలప్రోలు వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల సుబ్బారావు, పుల్లకణం శ్రీరంగనాయకులు, గుడివాడ పేర్రాజు, ఫణికొల్లు వెంకటేశ్వర్లు, నంబూరు సాంబయ్య, కొజ ఆంజనేయులు, గ్రంథి రామారావు, తుమ్మలపెంట మల్లికార్జునరావు.

కర్నాటక సంగీత సాంప్రదాయం: విజయవాడలో ప్రసంగం

విజయవాడ, ఆగస్టు 27: కర్నాటక సంగీతానికి సాంప్రదాయం ఉండడం వల్ల దానికి బలం లేదనీ, అయితే కాలంతోపాటు సాహిత్యం మారిగా సంగీతంకూడా మారుతుందనీ, అవకాశం లేనే ఇప్పటికీ మనలో ఘనాపాటీలను ఎంతిమందినో చేకూర్చుకోగలమనీ నిన్న సాయంకాలం ఇక్కడ "దివ్యజ్ఞానసమాజ భవనంలో "సంగీత సంగీత రీతులు" అనే విషయంపై మాటలాడుతూ శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి అన్నారు.

ఈ సభకు పురపాలక సంఘ మాజీఅధ్యక్షుడు డా॥ జంధ్యాల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. ఈసభను విజ్ఞాన సమితి ఏర్పాటు చేసింది. సమితి కార్యదర్శి శ్రీ పేడిపాటి సుబ్బరామశాస్త్రి స్వాగతం చెప్పారు. (స్వ. వి.)

మైదా వేలం

గుంటూరు జిల్లా, మార్కెటింగు సొసైటీవారివద్ద నిల్వయున్న మైదా 5-9-60 తేది సాయంత్రం 4 గంటలకు సొసైటీ భవనమందు డైరక్టరు శ్రీ నిళ్ళం కరరావు రత్తయ్యగారి సమక్షమున వేలం జేయబడును.

గుంటూరు 26-8-60. } టి. చకపాణి, విజయన్ మేనేజరు.



మద్రాసు-కలకత్తా మార్గంలో మరమ్మతులు దాదాపు పూర్తి

మళ్లీ ఒరిస్సాలో నదులకు పొంగు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

భువనేశ్వర్, ఆగస్టు 29: ఒరిస్సాలో వరదల మూలంగా దెబ్బతిన్న కలకత్తా-మద్రాసు రైలుమార్గం పనులు పరకు ఇప్పుడు బాగుచేశారు. ఈనెల 20 నుంచి మరమ్మతులు ప్రారంభించి, దెబ్బతిన్న 100 మైళ్ల పొడవు రైలుమార్గంలో 98 మైళ్లు బాగుచేశారు. రైళ్లు ఇప్పుడు గరాంధపూరు వరకు నడుస్తున్నాయి. మూడు పిల్లలుపెట్టి మరమ్మతులు చేయిస్తున్నారు. ఒకచోట 400 అడుగులమేర దెబ్బతిన్నది అక్కడా, మరొకవంతెనవద్దా ప్రస్తుతం మరమ్మతు పనిసాగుతోంది. ఇది సెప్టెంబరు మొదటి వారంలో పూర్తవుతుంది.

మళ్లీ నదులపొంగు

వైతరణి, సాలంది నదులు మళ్లీ పొంగుతున్నట్లు బాలాసోర్ నుంచి అధికారపూర్వకంగా వార్త అందింది. సువర్ణరేఖ వరదమాత్రం కొంచెం తీస్తున్నది. ధర్మశాల ప్రాంతంలో బ్రాహ్మణి నదిగట్లకు 25 చోట్ల గండ్లుపడ్డాయనీ, అంటువ్యాధులు నిరోధం తీవ్రతరమవుతుని శ్రీ సురేంద్రనాథ ద్వివేదీ ధర్మశాల ప్రాంతంనుంచి కబురుపంపారు. శ్రీ ద్వివేదీ పార్లమెంటు ప్రజాసోషలిస్టు సభ్యుడు.

ప్రభుత్వ ప్రకటన

వరదపరిస్థితి భీభత్సం గురించి ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఇంకా ఈ క్రింది వివరాలున్నాయి:

ఆగస్టు 17 ఉదయం నదులు గరిష్ఠస్థాయిని అందుకున్నాయి. గట్లు బాగా వున్నచోటనే భీభత్సం ఎక్కువగా వుండటం ఈ వరదలలో ఒకవిశేషం. రాత్రివేళలలో ఈ వరదలు రావటంవల్ల ఆస్తి, ప్రాణ, పశునష్టం విశేషంగా వున్నది. సహాయబృందాలు వెంటనే పంపబడినవి. బియ్యం, ధాన్యం, వరదప్రాంతాలకు తరలించారు. పశువైద్యులు అంటువ్యాధుల నిరోధానికి చర్యలు తీసుకుంటున్నారు. కటక్ జిల్లాలో 2 వేల చ. మైళ్; బాలాసోర్ జిల్లాలో వేయి చ. మైళ్; పూరీజిల్లాలో 400 చ. మైళ్ ప్రాంతాలు వరదదెబ్బకు గురియైనాయి. మొత్తం ఇంకా ఇతరజిల్లాల నష్టాలు కూడా కలుపుకుంటే 20,75,000 మందికి అనేకవిధాలుగా కష్టనష్టాలు కలిగాయి.

పంజాబ్ వరదలు: రు 7½ కోట్ల నష్టం

అంబాలా, ఆగస్టు 29. రోటక్ జిల్లాలో ఇటీవలి వరదలవల్ల రు 690 లక్షల విలువగల పంట నష్టమైనది. ఇళ్లు దెబ్బతిన్నందున రు 42 లక్షలు ఆస్తి నష్టమయింది ఇవి అధికార పూర్వకంగా వేసిన అంచనాలు.

పంజాబ్ ప్రభుత్వం వరద బాధితుల సహాయానికై నేడు మరో రు 12 లక్షలు మంజూరు చేసింది.

బ్యారెల్లలో విపరీతవర్షాలవల్ల 12 ఇళ్ళు కూలిపోయాయి. ఇద్దరుపిల్లలు మణిగారు. చాలామంది గాయపడ్డారు జిల్లాలో చాలా నగలను వరదతగిలింది.

అడవిభూములే శరణ్యం

రాజకీయబాధితుల సమస్య: శ్రీమతి కనకరత్నమ్మ సూచన

హైదరాబాదు, ఆగస్టు 29: సాగుకు ఉపయోగించే అనాక్రమిత భూములు లభించనందున రాజకీయ బాధితులకు భూములు లభించటం దుర్లభంగావుందనీ అందువలన భూములు కేటాయింపుకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని శరంగల్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ కోరారు. దీనికి అడవిభూములను కేటాయించటం తప్ప వేరే మార్గాంతరంలేదని అన్నారు.

వరంగల్లుజిల్లాలో మూడు పెద్ద వర్షపుచుక్కల రిజర్వుడ పనిలేకుండా ఆవరి వుందనీ జి. వి. నరసింహారావు రాజకీయబాధితులకు కేటాయించవలసినదని కోరారు.

తూర్పుగోదావరిజిల్లా మెట్టప్రాంతాలలో దుర్భిక్షం

కొన్ని గ్రామాలలో మంచినీటి కరువు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఆగస్టు 27: తూర్పుగోదావరిజిల్లాలో రాజమండ్రి, పెద్దాపురం, తుని, రంపచోడవరం, ఎల్లవరం తాలూకాలు మెటతాలూకాలు. ఇక్కడ వ్యవసాయమంతా వర్షంవల్ల చెరువులకు చేరే నీటిమీద ఆధారపడి వుంటుంది. ఇంతవరకు వర్షాలు లేనందున ఇక్కడ సుమారు 50,000 ఎకరాలలో వరిపంట లేకుండా పోయింది. 1952 లో కూడా ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

రాజమండ్రి తాలూకాలో బుడుమ పంటకూడా అస్కారం లేకుండా పోయిందని పొలాలు ఎండిపోవడంవల్ల పశువులమేతకు పచ్చిగడ్డి కరువైందనీ, రాజానగరం ఫర్కాలో సుమారు 15 గ్రామాలలో మంచినీటికరువు ఏర్పడిందనీ, కొన్నిచోట్ల చెరువులలోవున్న నీరు తిరిగా అయిపోతుందేమోనన్న అందోళనతో బ్రతుకుతున్నారని జిల్లా కిసాన్ సమ్మేళన్ కార్యదర్శి శ్రీ పెండ్యాల సత్యం ఇక్కడ వెల్లడించారు. 1952లో ఇలాంటి పరిస్థితిరాగా స్థోమతగల రైతులు తమ భూములలో గొట్టపు బావులు వేయించుకొని నీటివసతులు ఏర్పరచుకున్నారు.

అందుచేత జీవికంగా ఇటువంటి భంగపాట్లు సంభవించినప్పుడు, ప్రజాపోషణకు, పశుపోషణ, వ్యవసాయ రక్షణకుగాను ప్రభుత్వం దూరదృష్టితో అత్యవసర చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు. ఇందులో బావుల నీటితో జలాశయాల నిర్మాణం, మైనర్ ఇరిగేషనుల మరమ్మత్తు, మంచినీటికి గొట్టపు బావుల నిర్మాణం, అందుకు అవసరంగా అప్పులు ప్రభుత్వం ద్వారా సమకూర్చడం అవసరమని భావిస్తున్నారు.

పంప, తాండవనదులు

తుని తాలూకాలో పర్వతాలలో వర్షాలు పరవళ్లుతొక్క తాలూకాలోని తాండవ, పంప నదులు పూర్తిగా ఎండిపోయినవనీ, చెరువులలో నీరు లేదనీ జిల్లాలో పంటలన్నీ మాడిపోయినవనీ, పేద రైతులు తీవ్రంగా నష్టపోయినవనీ ఘన్నపని గుని కాకినాడ ఎమ్మెల్యేలు రాజా వి. వి. కృష్ణంరాజు బదూర్ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తిని పంపించారు. గత తొలి సంవత్సరాలలా కన్న కాలాలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడలేదన్నారు.

తుని తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని, కరువు పనులు ప్రారంభించాలని, శిస్తులు, తక్కావీ అప్పులు వసూల బాయిబాటేయాలని వీరు తమ నివేదికలో ప్రభుత్వానికి సూచించారు.

నూజివీడు తాలూకాలో పంటల నష్టం

నూజివీడు జంక్షన్, ఆగస్టు 29:— కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో పరిసరాలలో నీరు బొత్తిగా లేదు. ఎండలు కాస్తున్నాయి. వర్షాలు గత నెలనుండి లేకపోవుట మూలముగా చెరువులలో నీరులేదు. పశువులకు కూడా బావినీరు తోడిపోయవలసిన పరిస్థితి ఏర్పడింది మాగాణి, మెట్టపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. త్వరలో వర్షాలు కురవకపోతే పూర్తిగా నాశనం కావలసేమోనని రైతులు అందోళన చెందుచున్నారు. (స్వ. వి.)

పరంగల్లును జిల్లా ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29: వర్షాలు లేనందున జిల్లాలో సాగు బడి భూమి బంజరుగా పడివున్నదనీ, నీటివుద్దడి ఫలితముగా పశువులు దెబ్బతిన్నదనీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ ఒక ప్రకటన చేశారు.

ఘనీభీ పెర్లు పాజెనాయనీ, ఒకవైపు వర్షములేకపోవటం, మరొకవైపు ధరలు పెరుగుట వలన వ్యవసాయదారు ఆర్థికముగా చితికిపోయి నానాబాధలు పడుతున్నారనీ ప్రకటనలో ఆమె తెలియజేశారు. జిల్లాను తక్షణముగా ప్రకటించి వెంటనే అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

నూజివీడు తాలూకాలో పశువులకు మేత కొరత

(స్వకీయ విలేఖరి)

నూజివీడు, ఆగస్టు 29: కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో పశువులకు మేత కొరత ఏర్పడింది. ఈ తాలూకాలో ఇప్పటికే 12 వేల పశువులు మృత్యువాతపడ్డాయి. ఇంకా పశువులు మృత్యువాతపడే ప్రమాదం వుంది. ఈ తాలూకాలో 1952 లో కూడా ఇటువంటి పరిస్థితి ఏర్పడింది.

భారత పరిశ్రమల ద్వితీయ ప్రదర్శన

నవంబరులో ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 27: భారత పరిశ్రమల ద్వితీయ ప్రదర్శన రాజధాని నగరంలో వచ్చే సంవత్సరం నవంబర్ లో ఏర్పాటు చేయబడుతుంది. ప్రథమ ప్రదర్శన 1955 లో జరిగినది.

భారత, వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య భారత్ ప్రభుత్వ సహకారంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

25 నుండి 30 వ తేదీ వరకు ఇందులో పాల్గొంటాయని, ప్రభుత్వ ప్రయోజనాలు రంగాలలోని దేశీయ పరిశ్రమల అభివృద్ధి ముఖ్యంగా ప్రదర్శించబడుతుందని వాణిజ్య పరిశ్రమలసమాఖ్య వెల్లడించింది.

మూడవ ప్రణాళికా ముసాయిదాలోని అభివృద్ధి పథకాలపై విదేశ ప్రభుత్వాలకు, ప్రయోజనకరమైన ఉత్సాహం ఎంతో కూడా ఈ ప్రదర్శన ప్రతిబింబింపజేస్తుంది. మద్రాసు నగరంలోని ఎగ్మిషన్ గ్రౌండ్ లో నవంబర్ 14 వ తేదీ ప్రదర్శన ప్రారంభించబడుతుంది.

శ్రీ మదనమోహన గురూ అధ్యక్షతన 21 మంది సభ్యులతో పథకాన్ని ఏర్పాట్లు చేసేందుకు నియమించారు.

తూనీగ

తూనీగ తూనీగ తుర్రుమని ఎగిరి
పోతావు ఎటుపోతావు
ఎగిరి ఎగిరి